


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

బుధవారం 3-9-2025 పేజీలు : 12


హోటల్ దసపల్లాలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి

## మెమోరియల్ అవార్డు 2025

### పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర) : హోటల్ దసపల్లాలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మెమోరియల్ అవార్డు 2025 కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు... హాజరైన హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపేంద్ర సింగ్ హుడా, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, మాజీ రాజ్యసభ సభ్యుడు కెవిపి రామచంద్రరావు, మాజీ పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి.

15 పేజీలో...

సంగారెడ్డి జిల్లాలోని డి.ఎం.హెచ్.ఓ. కార్యాలయంలో

# ఉద్యోగాల దందా



- ఎలాంటి విద్యార్హతలు లేకున్నా వారి బంధువులకే ఉద్యోగాలు
- డి.ఎం.హెచ్.ఓ. కార్యాలయంలో చక్రం తిప్పుతున్న ఓ అధికారి
- వారికి సహకరిస్తున్న సంగారెడ్డి డి.ఎం.హెచ్.ఓ.
- దీనిపైన విచారణ జరపాలని కోరుతున్న బాధితులు

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 3 (విజన్ ఆంధ్ర) : సంగారెడ్డి లోని ప్రభుత్వ ఆసుపత్రి మరియు బస్తీ దవాఖాన లలో కలిపి గత ఆరు నెలలు కిందట కొన్ని శాఖలలో ఉద్యోగాల కోస. రిక్రూట్ మెంట్ జరిగింది. అయితే ఇందులో కొన్ని ఫార్మసీ, రేడియోగ్రాఫర్స్, హాస్పిటల్ కోఆర్డినేటర్, హాస్పిటల్ సపోర్ట్ఇన్ ఉద్యోగాలలో భర్తీ చేసారు. అయితే డిఎంహెచ్ ఓ లో పనిచేసే ఓ అధికారి వారి బంధువులకు మరియు వారికి కావాల్సిన వారికి ఎలాంటి విద్యా అర్హతలు లేకున్నా వారికి ఉద్యోగాలలో నియమించటం జరిగింది. ఇది తెలిసిన కొందరు ఆయా శాఖలలో ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకొన్న నిరుద్యోగులు దీనిపై అడగగా.. మా ఇష్టం, మాకు నచ్చినట్టు మేము చేస్తాము ఇది మా ఆఫీసు మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు, మీరు ఎవరికీ చెప్పుకుంటారో చెప్పుకోమని బెదిరించడం జరిగింది. ఈ విషయంపై బాధితులు ప్రజావాణికి ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాధుడు లేరని బాధితులు ఆందోళన చెందుతున్నారు. దీనిపైన సంగారెడ్డి కలెక్టర్ విచారణ జరిపించి, బాధ్యులైన సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరుతున్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 2 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమా అగర్వాల్ పరిశీలించారు. ఈ సందర్బంగా హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు వద్ద జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్ గౌడ్ అధికారులు పాల్గొన్నారు.

## దూరవిద్య ద్వారా ఉజ్వల భవిష్యత్తు

**జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ధర్మానాయక్**

15 పేజీలో...



## ముత్తాపురం గ్రామంలో మృతుని కుటుంబానికి పొంగులేటి ఆర్థిక సహాయం

15 పేజీలో...

## మినీ ట్యాంక్ బండ్ పనులను పునః ప్రారంభించాలి

**పట్టణ మురుగునీరును చెరువులోకి వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలి**

**పనుల అవకతవలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి**

**పల్లె వెంకటరెడ్డి సిపిఐ(ఎం)పట్టణ కార్యదర్శి**

9 పేజీలో...

## రైతన్నకు యూరియా బాధలు తప్పించండి....

8 పేజీలో...

## 6న డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీకి సిద్ధం చేయాలి

**కలెక్టర్ బి.ఎమ్. సంతోష్ కుమార్**

3 లో...

## రైతులకు సరిపడా యూరియాను అందించాలి

**కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి**

**సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**

**ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) నాయకుల రాస్తారోకో**

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర ) : రైతులకు సరిపడ యూరియాను అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్బంగా పగడాల యాదయ్య మాట్లాడుతూ.....జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు రైతులకు అందుబాటులో ఉంచాలని, ఖరీఫ్ సీజన్ ప్రారంభాని కంటే ముందే జిల్లాలో రైతులు సాగు చేస్తున్న సాగు విస్తీర్ణంపై అంచనా వేసి సకాలంలో రైతులకు యూరియా అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయయ్యాని విమర్శించారు.

11 లో...



## భూ భారతి దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలి

**- సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి**

15 లో...

# సాయుధ పోరాటంను వక్రీకరించే శక్తుల కుట్రలను తిప్పి కొట్టాలి

## ... సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు



స్టేషన్ ఘన్ పూర్, సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర): వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నడిన పోరాట యోధులను అవమానపర్చే బీజేపీ మతోన్మాద శక్తుల కుట్రాలను ఎండగట్టాలని కమ్యూనిస్టు శ్రేణులకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పిలుపునిచ్చారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం పార్టీ జెండాను రాపర్తి రాజు ఎగురవేశారు. మండల కార్యదర్శి మునిగేల రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాజు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ప్రజా ఉద్యమాలలో సీపీఎం ముందుకు పోతున్నాదని అన్నారు. నిజాం నిరంకుశ పాలను ఎదిరించి రజాకారులకు ముచ్చెమటలు పట్టించి నీ బాంచన్ కాల్మొక్త దొర అనే బానిసత్వాన్ని ఎదిరించి తిరగబడిన గొప్ప వీరులను కన్నా ప్రాంతం జనగామ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగు వేలమంది అమరులైనరని,10 లక్షల ఎకరాల భూమిని పంచి, పేదప్రజలకు పంచిన చరిత్ర ఎర్రజెండాది అన్నారు. ఇంతటి చరిత్రను వక్రీకరిస్తూ బిజెపి హిందువులకు ముస్లింలకు జరిగిన చరిత్ర అంటూ పక్కదారి పట్టిస్తున్నారని సాయుధ పోరాట చరిత్ర గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని అన్నారు.

ఈనెల 17న జనగామలో వీర తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల భారీ బహిరంగ సభ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరగనున్నదని అఖిలభారత కార్యదర్శి యంఏ బేబీ హాజరయ్యే ఈ బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుండి వేలాది మంది హాజరు కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య మండల కమిటీ సభ్యులు కత్తుల రాజు, తోడంగేల ఐలయ్య, నరసింహులు, కత్తుల రాజు, చిలుముల్ల భాస్కర్, మంద మహేందర్, రైతు సంఘం మండల కార్యదర్శి లింగనబోయిన కుమారస్వామి, నెలమంచ వెంకట్ రెడ్డి, బూసెట్టి రాంబాబు, దైద కుమార్, జిల్లాపల్లి కొమురయ్య, బొంకూరు శీను తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మారమ్మతుకు ప్రజలే దిక్కు

## -వాహనాలు రాక ఇబ్బంది పడుతున్న కొలమా ప్రజలు



గాదిగూడ,సెప్టెంబర్ 02(విజన్ ఆంధ్ర):మండల కేంద్రంలోని కొలమా వెళ్లే రోడ్డుపై గుంతలు పడినా అధికారులు పట్టించుకోనందున మంగళవారం గ్రామపంచాయతీ ప్రజలు ఏకమై గుంతలను పూడ్చారు. మారేగాం నుంచి కొలమా బుద్దమహర్ గూడ గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు పూర్తిగా దెబ్బతిని. గుంతలు పడింది.గ్రామపంచాయతీ ప్రజల మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లాలంటే సరైన రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మాజీ ఎంపీటీసీ రావుషాబ్ ఆవేదన వ్యక్తం చేశారు.వాహనాలు నడవకపోవడంతో ప్రజల సహకారంతో రోడ్డు పై పడిన గుంతలను పుడ్చడంతో పాటు రోడ్డు పై అడ్డంగా పడిన చెట్లను తీశారు.ఉన్నతధికారులు రాజకీయ నాయకులు మా రోడ్డు సమస్యపై స్పందించి బిటి రోడ్డు మంజూరు చేసి ఆదివాసుల ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు.

# నూతన తహసిల్దారుగా శాంతి లాల్ బాధ్యతలు స్వీకరణ....



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,సెప్టెంబర్02(విజన్ ఆంధ్ర)బీ పెద్దవూర నూతన తహసిల్దారుగా బాణావత్. శాంతి లాల్ మంగళవారం బాధ్యతలను చేపట్టారు.బదిలీల్లో భాగంగా హాలియాలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఇక్కడ విధులు నిర్వహించిన ఎఫ్.ఎ.సి తహసీల్దార్ వై.రఘు బదిలీ పై హాలియా కు వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం, ఆదాయ ధ్రువ పత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు.అనంతరం రెవెన్యూ సిబ్బంది తో సమావేశమయ్యారు.సిబ్బంది అందరూ తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు.ఈ సందర్భంగా ఆర్.ఐ లు దండ. శ్రీనివాస్ రెడ్డి, హమీద్ మరియు ఆఫీసు సిబ్బందులు నూతన తహసీల్దార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# కాళేశ్వరం కేసు సిపిఐకి ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిచ్చిన స్థానిక బిఆర్ఎస్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 2 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ నివేదిక ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఘోష్ నివేదిక కాదు కాంగ్రెస్ నివేదిక అని విమర్శించారు. సిబిఐకి ఇవ్వడాన్ని అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రభుత్వ వైఖరిని తప్పు పట్టారు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణకు వరప్రసాదమైన, గుండెకాయ లాంటి, లక్షలాది ఎకరాలకు నీళ్లందించే ప్రాజెక్టు అని లక్షలాది ఎకరాలకు నీళ్లు అందించడానికి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కాంగ్రెస్ పార్టీ అనవసరంగా రాద్ధాంతం చేస్తుందని అవినీతి జరిగిందని తప్పుడు ఆరోపణలతో కమిషన్ ఇచ్చిన నివేదిక కాంగ్రెస్ నివేదికల ఉందని ఆరోపించారు. కెసిఆర్ పై కక్షతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై కెసిఆర్ కు అవినీతి మరక అంటించడానికి సిబిఐకి అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. లక్ష కోట్ల అవినీతి జరిగిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాళేశ్వరం ప్రాజెక్టు దేశంలోనే గొప్ప ప్రాజెక్టు అని తెలిపారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి సిద్దిపేట రోడ్ లోని గ్రోమోర్ ఎరువుల దుకాణం వరకు ర్యాలీ నిర్వహించారు. గ్రోమోర్ ఎరువుల దుకాణం ఎదుట ఎరువుల కొరకు కొద్దిసేపు ధర్నా నిర్వహించారు.

ఎమ్మెల్సీ కవిత ఫ్లెక్సీ దగ్గం చేసిన టిఆర్ఎస్ నాయకులు



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని స్థానిక మల్లె చెట్టు చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవిత ఫ్లెక్సీని స్థానిక బిఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. హలో ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవిత అనవసరంగా మాజీ మంత్రి హరీష్ రావుపై అనుచిత వాక్యాలు చేసినందుకు నిరసనగా ఎమ్మెల్సీ కవిత ఫ్లెక్సీ దగ్గం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ గ్రామీణ అధ్యక్షులు ఎండి అన్వర్ పాషా గంగం మధుసూదన్ రెడ్డి మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, వైస్ చైర్మన్ అనిత రెడ్డి, మాజీ ఎంపీపీ మాలోతు లక్ష్మీబీలు నాయక్, మాజీ ఏఎంసి చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి,మాజీ కౌన్సిలర్లు వాల సుప్రజ,గుళ్ళ రాజు,బొజ్జ హరీష్, నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి, అయిలేని శంకర్ రెడ్డి,ఎండి అయూబ్,అలమల్ల ప్రభాకర్ రెడ్డి, వాల నవీన్, బొల్లి శ్రీనివాస్,గడ్డం సదానందం, కందుకూరి సతీష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రకు సాక్షిగా రా చెరువు...

బోడుప్పల్,సెప్టెంబర్02(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : బోడుప్పల్ ప్రాంతానికి గుర్తింపుగా నిలిచిన రా చెరువు శతాబ్దాల చరిత్రను తన ఒడిలో దాచుకుంది. ఒకప్పుడు ఈ చెరువు పరిసర ప్రాంతాల ప్రజల తాగునీటి అవసరాలను తీరుస్తూ జీవనాడిలా నిలిచేది. వర్షాకాలంలో నీరు పొంగిపొర్లితే పల్లెల పొలాలు పచ్చగా మారేవి. ఆ చెరువు చుట్టూ పండుగలు, జాతరలు, గ్రామీణ ఉత్సవాలు సజీవంగా సాగేవి.

కానీ కాలక్రమంలో పట్టణీకరణ విస్తరించడంతో చెరువులోకి మురుగు నీరు చేరింది. చెత్తతో నిండిపోయి దుర్వాసన కొట్టింది. చెరువును మురికివాడిగా మార్చేసిన పరిస్థితిని చూసి స్థానికులు ఎన్నోసార్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మాత్రం పరిస్థితి పూర్తిగా మారబోతోంది. మంత్రి అండదండలతో, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పర్యవేక్షణలో 9.8 కోట్ల హెచ్ఎండిఏ నిధులతో చెరువు సుందరీకరణ పనులు ప్రగతి సాధిస్తున్నాయి. చెరువు పునరుద్ధరణతో బోడుప్పల్ ప్రాంతానికి ఒక పచ్చని ఆక్సిజన్ జోన్ లభించబోతోంది. ఇది కేవలం ఒక నీటి వనరే కాదు, భవిష్యత్ తరాలకు చరిత్రను గుర్తు చేసే సంస్కృతి కేంద్రముగా నిలుస్తుందని స్థానికులు భావిస్తున్నారు.

సుందరీకరణ ప్రత్యేకతలు...

చెరువు లోపలి భాగం శుభ్రపరచడం.నీటి నిల్వ సామర్థ్యాన్ని

**మంత్రి అండదండలతో అభివృద్ధి బాటలో రా చెరువు..**

**మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కృషితో సుందరీకరణ పనులు**

**9.8 కోట్ల హెచ్ఎండిఏ నిధులతో అభివృద్ధి**

పెంచడం.500 మీ. వాకింగ్, జాగింగ్ ట్రాక్

పార్కులు, బెంచీలు, పచ్చదనం విస్తరణ,పిల్లల కోసం ఆట స్థలాలు

సౌర విద్యుత్ లైటింగ్ వ్యవస్థ, చెరువు చుట్టూ కంచెలు,రక్షణ చర్యలు

చారిత్రక చెరువు పునరుద్ధరణ...

బోడుప్పల్ ప్రజలు రా చెరువును గర్వంగా చూసే రోజులు దూరంలో లేవు. చెరువును కాపాడుతూ పర్యావరణానికి ఊపిరితిత్తులుగా నిలిపేలా సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయి. చెరువు శుభ్రపరిచే పనులు పూర్తికావడంతో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. వాకింగ్ ట్రాక్, పార్కులు, పిల్లల ఆట స్థలాలు ఏర్పడితే ఇది ఒక కుటుంబ విహార కేంద్రంగా మారుతుంది. చెరువు చుట్టూ పచ్చదనం పెరగడం వల్ల కాలుష్యం తగ్గి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుంది. భవిష్యత్ తరాలకు ఇది సహజ ఆస్తిగా నిలిచేలా కృషి చేస్తున్నాం. మంత్రి గారి సహకారం,మాజీ మేయర్ కృషి,హెచ్ఎండిఏ,మున్సిపల్





అధికారుల,ప్రజల భాగస్వామ్యంతో రా చెరువు అభివృద్ధి కల సాకారం అవుతోంది.” పర్యావరణ పరిరక్షణగా రాచెరువు : మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ బోడుప్పల్ ప్రజలు రా చెరువును గర్వంగా చూసే రోజులు దూరంలో లేవు. చెరువును పర్యావరణానికి ఊపిరితిత్తులుగా నిలిపేలా సుందరీకరణ కొనసాగుతోంది.

సుందరీకరణ పనులు వేగవంతం : ఏ శైలజ,మున్సిపల్ కమిషనర్ రా చెరువు సుందరీకరణ పనులు వేగంగా సాగుతున్నాయి. వాకింగ్ ట్రాక్, ఆట స్థలాలు, పచ్చదనం, లైటింగ్ సదుపాయాలు కల్పిస్తున్నాం. ప్రజలు కూడా సంరక్షణలో భాగస్వాములైతే చెరువు బోడుప్పల్ గర్వకారణమవుతుంది.

# కాళేశ్వరం పై రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారాన్ని విరామించుకోవాలి

## - కెసిఆర్‌పై సిబిఐ కేస్ ఉపసంహరించుకోవాలి

కల్లూరు,సెప్టెంబర్02(విజన్ ఆంధ్ర) : బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల ప్రకారం కల్లూరు మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు నిరసన కార్యక్రమం చేపట్టారు.

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పై అసత్య ప్రచారాలు, బి ఆర్ ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ పై సిబిఐ కేస్ లను ఉపసంహరించుకోవాలి నిరసన తెలిపారు.

ఈ కార్యక్రమం లో పాలేపు రామారావు మాట్లాడుతూ

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా ప్రజలను తప్పుదోవ పట్టిస్తూన్నారని,కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఎంతో మేలు చేకూరుతుందని,ప్రాజెక్టు ద్వారా లక్షాధి ఎకరాలు సాగు బడిలో ఉన్నదని తెలిపారు.

అనంతరం మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్ మాట్లాడుతూ పీసీ ఘోష్ కమిటీ కాళేశ్వరం ప్రాజెక్ట్ లో అవినీతి జరిగిందని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి పై చర్యలు తీసుకోవాలని తెలిపిందని సాకుతో నిన్న అసెంబ్లీలో సిబిఐ ఎంక్వయిరీకి తీర్మానం చేయటం సిగ్గుచేటని దుయ్యబట్టారు.

ఈ కార్యక్రమంలో లక్కినేని రఘు, మేకల కృష్ణ,మండల పార్టీ కార్యదర్శి కొరకొప్పు.ప్రసాద్,మాజీ సొసైటీ అధ్యక్షులు నర్వనేని అంజయ్య, కాటమనేని వెంకటేశ్వరరావు, పెద్ద బోయిన మల్లేశ్వరరావు, బి ఆర్ఎస్ పార్టీ మండల యువజన శాఖ అధ్యక్షులు పెడకంటి.రామకృష్ణ, మాజీ సర్పంచులు రావి సూర్యనారాయణ, నందిగాం ప్రసాద్, గంగవరపు శ్రీనివాసరావు, గొల్లమండల ప్రసాద్ రావు,మోదుగు.విరయ్య, సామెల్, మాజి కో ఆప్షన్ సభ్యులు షేక్. కమ్లి,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దేవరపల్లి భాస్కరరావు, పుసులూరి శ్రీనివాసరావు, షరాబు వెంకటేశ్వరావు, పురం వెంకటేశ్వరరావు, వాసిన.నారాయణరావు, అబ్బూరు శ్రీనివాసరావు, చారు గుండ్ల సందీప్, అజ్మీర జమలయ్య, కొమ్మినేని నరసింహారావు, ఖమ్మంపాటి రమేష్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఏనుగుల అంజి, రాచమల్ల నాగేశ్వరావు, పైళ్ల విశ్వనాథం,బానోత్ కృష్ణ, నేపాల్ కృష్ణ,బుర్రి లక్ష్మీనారాయణ, బోయిన బోయిన శ్రీను, పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై సర్కార్ దుష్ప్రచారం

## -బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్

విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 02 భీమదేవరపల్లి : కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల కన్నీళ్లు తుడి చిన కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్ అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం లో అవినీతి జరిగిందంటూ ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలు, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చింద న్నారు.తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా పడావు పెట్టి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు చంద్రబాబుతో కలిసి రేవంత్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారని పేర్కొన్నారు.రైతులకు యూరియా ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ సర్కార్ ఉన్నదని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే అబద్ధాలు మాట్లాడటం, కేసీఆర్ పై విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వంగ రవీందర్, సంగ సంపత్, జక్కుల అనిత రమేష్, శనిగరపు సదానందం, అప్పని పద్మ బిక్షపతి, కండె సుధాకర్,ఎర్రబెల్లి తిరుపతి రావు, సల్వాల తిరుపతి, మాడుగుల అశోక్, ధర్నా శ్రీనివాస్, రాగం రమేష్ , మేకల సమ్మయ్య, మాడిశెట్టి కుమారస్వామి, ఏనుగు సురేందర్ రెడ్డి, గద్ద కుమారస్వామి, బొల్లంపెల్లి సుకుమార్, గుతుపల సతీష్ , గుడికందుల రాజు, జక్కుల రాజు, గద్వాల పవన్ , మోరె సంజీవ్, పోలు మహేందర్, ఎల్తూరి ప్రభాకర్, అంబాల చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# 6న డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ కి సిద్ధం చేయాలి



## కలెక్టర్ బి.ఎమ్.సంతోష్ కుమార్

గద్వాల సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర) : సెప్టెంబర్ 6వ తేదీన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ల పంపిణీకి సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు.
మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్ లో స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి డబుల్ బెడ్ రూమ్ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ (శనివారం) రోజున రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు డబుల్ బెడ్ రూమ్ గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చేయుచున్నందున, అన్ని హంగులతో ఏర్పాట్లను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి బ్లాక్ లో నీరు, విద్యుత్తు సదుపాయాలతో పాటు పారిశుద్ధ్య పనులు చేపట్టి గృహాలను తోరణాలతో అందంగా అలంకరించాలన్నారు. పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులను చేపట్టాలని, అన్ని గృహాలకు కలరింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. మంత్రి వచ్చే మార్గంలో రోడ్లకు మరమ్మతు పనులను చేపట్టాలని సూచించారు. 85 కోట్లతో పరుమాల శివారులో నిర్మించిన 1275 గృహాలలో 715 గృహాలను పూర్తిచేసి, ఎంపికైన లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదగా పట్టాలను అందించేందుకు ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి లబ్ధిదారుల కుటుంబ సభ్యులను కూడా ఆహ్వానించాలని సూచించారు. సమావేశానంతరం క్షేత్రస్థాయిలో గృహ నిర్మాణాలను శాసనసభ్యులు, సంబంధిత అధికారులతో కలిసి పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. హెచ్3 బ్లాక్ లో మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పరిసరాల వద్ద జెసిబి లతో శుభ్రం చేయించి అందంగా తీర్చి దిద్దాలన్నారు. సభాస్థలితో పాటు పార్కింగ్, భోజనాల ఏర్పాట్లకు అవసరమైన స్థలాన్ని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఆర్డిఓ అలివేలు, విద్యుత్ శాఖ ఎస్.ఈ. శ్రీనివాస్ రెడ్డి, డి ఈ తిరుపతిరావు, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. దామోదర్ డి లక్ష్మన్న, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 2 : సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మరియు వంద రోజుల కార్యక్రమాల కార్యచరణలో భాగంగా హుస్నాబాద్ మున్సిపల్ పరిధి 20 వార్డు మరియు రెసిడెన్షియల్ పాఠశాలలో,వసతి గృహాలలో నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం, ప్లేట్లలో, పాత కుండలలో, టైర్లలో, కొబ్బరి బొండాలలో నిల్వ ఉన్న నీటిని తొలగించడం,స్ప్రే చేయించడం, బ్లీచింగ్ చల్లడం లాంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ ఇంటి ఆవరణలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని, వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు మలేరియా డెంగ్యూ, డయేరియా,చికెన్ గున్యా మొదలైనవి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలలో ఇంచార్జి మేనేజర్ సంపత్ రావు,సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం , పర్యావరణ అధికారి రవికుమార్, ఏడిఎంసి సంతోషిమాత, వార్డు అధికారులు మెప్మా రిసోర్స్ పర్సన్స్, జవాన్లు సారయ్య, ప్రభాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ సీఎం వైఎస్ఆర్ వర్ధంతి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 2 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉమ్మడి రాష్ట్రం ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఆరోగ్యశ్రీ, 108 ఇలాంటి పథకాలను పేదల కోసం ప్రవేశపెట్టారన్నారు. హుస్నాబాద్ ప్రాంతంలో పాదయాత్ర చేసిన సందర్భంగా వరద కాలువ గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు,భూక్యా రమేష్ పెరుమండ్ల నర్సాగౌడ్ బూరుగు కిష్టస్వామి గాజుల భగవాన్ పాల్గొన్నారు.

# డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు

**-జిన్నారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్**

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారులి**

లిజిన్నారం/సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర న్యూస్ ప్రతినిధి)లి సంగారెడ్డి జిల్లా. జిన్నారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి దివంగత మాజీ ముఖ్యమంత్రి, సంక్షేమప్రాధాత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పేదల సంక్షేమ పథకాల పితామహుడు, రైతు భాంధువుడు, అపర భగీరథుడు, ఆరోగ్యశ్రీ ప్రధాత, వైఎస్ సార్ అని కొనియాడారు. పేద ప్రజల గుండెల్లో చిరుస్థాయిగా నిలిచిపోయే గొప్ప నాయకుడు వైఎస్ సార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ విధేయుడు కార్యకర్తల గుండె ధైర్యం YSR అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో... కెసిఆర్, హరీష్ అక్రమాలు బట్టబయలు

**- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**



గజ్వేల్, 02 సెప్టెంబర్ 2025 (విజన్ ఆంధ్ర): కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలు బయటపడడంతో కెసిఆర్, హరీష్ రావు అడ్డదారులు తొక్కే ప్రయత్నం చేస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. మంగళవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడారు. కోర్టులను అడ్డం పెట్టుకొని తాత్కాలికంగా ఉపశమనం పొందుతారు తప్ప, భవిష్యత్తులో జైలుకు వెళ్లక తప్పదని విమర్శించారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందనే వాస్తవం బట్టబయలు కాగా, అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానంతో సీబీఐకి అప్పగించి సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలు జరిగాయని, సీబీఐకి అప్పగించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేసినట్లు గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సీబీఐ దర్యాప్తుకు కేంద్రంలోని ప్రధాని మోడీ సర్కార్ అడ్డు పడకుండా పారదర్శకంగా దర్యాప్తు చేపట్టి వారిని తగిన శిక్ష పడేలా చూడాలని తెలిపారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రాష్ట్ర ప్రజలు విశ్వసిస్తుండగా, తప్పుదారి పట్టించేందుకే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ధర్నాలు చేపట్టినట్లు ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఖజానాను దివాలా తీయించి అప్పులంగా కొట్టేసిన రూ వేల కోట్లు తిరిగి కేసీఆర్ కుటుంబం నుంచి కక్కించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాజు, పట్టణ సెక్రటరీ రాములు గౌడ్, మండల కాంగ్రెస్ బాధ్యులు సుఖేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, వాహిద్, సర్పాగౌడ్, యాదగిరి కొండపోచమ్మ దేవాలయం డైరెక్టర్ గుండు లక్ష్మణ్, డిసిసిబి మాజీ డైరెక్టర్ కుంట్ల లక్ష్మారెడ్డి, మజీద్ కమిటీ అధ్యక్షులు మాతీన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్, జిల్లా ప్రధాన కార్యదర్శి దప్పు గణేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, నక్క రేగొండ గౌడ్, శివారెడ్డి, రమేష్ గౌడ్, జహీర్, అమరెందర్, ఉడెం సారిక శ్రీనివాస్ రెడ్డి, జహంగీర్, ఆంజనేయులు, మల్లారెడ్డి, ప్రేమ్ కుమార్, కొండల్ రెడ్డి, కప్పు భాస్కర్, ఎండి షరీఫ్, పెరిక నాగరాజు, వెంకట్ గౌడ్, వేణుగోపాల్, హుస్సేన్, సురేష్, అరుణ్ కుమార్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కన్నకూతురినే వదిలిన కేసీఆర్"

**తప్పు చేసిన వారెవరికీ ఉపేక్ష లేదు - కవిత సస్పెన్షన్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర): బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేసిన నిర్ణయం చరిత్రాత్మకమని, అది పార్టీ బలోపేతానికి దోహదం చేస్తుందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% బీఆర్ఎస్ అనేది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ అని అన్నారు. దాదాపు 60 లక్షల మంది సైనికులు, నాయకులు, కార్యకర్తలు ఈ పార్టీకి వెన్నెముకలా నిలుస్తున్నారు తెలిపారు. కేసీఆర్ ఎప్పటికప్పుడు స్పష్టం చేశారు %-% తప్పు చేసిన వారెవరికీ మినహాయింపు ఉండదని, కుటుంబ సభ్యులైనా ఉపేక్షించమని రుజువు చేశారని అన్నారు. కన్నకూతురు కంటే పార్టీ భవిష్యత్తు, కార్యకర్తల శ్రేయస్సు ముఖ్యమనే భావంతో తీసుకున్న ఈ నిర్ణయం నిజంగా హర్షణీయమైంది అన్నారు. పార్టీ కంటే ఎవరూ పెద్దవారు కాదన్న సందేశం ఈ నిర్ణయంతో మరింత బలంగా బయటపడింది పేర్కొన్నారు. తెలంగాణ కోసం ఉద్యమించినప్పుడు ప్రాణ త్యాగానికి సిద్ధమైన కేసీఆర్ , ఇప్పుడు పార్టీ కోసం కన్న బిడ్డను కూడా వదులుకునే స్థాయిలో నిలబడ్డారు. ఇది నిజమైన గొప్ప నాయకుడి లక్షణమని అభివర్ణించారు.

# విద్యార్థులకు దోమ తెరలు పంపిణి చేసిన జనసైనికులు



పాలకుర్తి, సెప్టెంబర్ 2(విజన్ ఆంధ్ర): హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు దోమ తెరలను పంపిణీ చేసిన తమ అధినేత పుట్టిన రోజును సేవాగుణంతో జరుపుకున్నారు. జనసేన నేత మేడిద ప్రశాంత్‌రెడ్డి జనసేన పార్టీ అధినేత, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిద ప్రశాంత్ రెడ్డి పాలకుర్తి మండల బిసి బాయ్స్ హాస్టల్ లో పిల్లలకి దోమతెరలు అందించారు. అనంతరం పిల్లలతో కేక్ కటింగ్ చేసి పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో జనసేన పార్టీని కూడా తెలంగాణలో అధికారంలోకి తీసుకొచ్చేలా ఇంటింటికి జనసేన పార్టీ నినాదాలను తీసుకెళ్లేలా కార్యకర్తలు అభిమానులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకుల సైదులు, మాదరాజు అశోక్, బండి ప్రశాంత్, భూక్య బాలునాయక్, కళ్యాణ్,పూజారి సాయికిరణ్, మారోజు సాయి, వడ్లకొండ శ్రావణ్, సోమ సాయి, గుండె మనోజ్, మహేష్ పాల్గొన్నారు.

# నేటి మొక్కలు రేపటి మహావృక్షాలు

**- గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్**

గజ్వేల్, 02 సెప్టెంబర్ 2025 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా గజ్వేల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, సిబ్బందితో కలిసి వనమహోత్సవ లో భాగంగా మంగళవారం రోజు మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. పరిశుభ్రత, పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం గురించి మొక్కలు చాలా ముఖ్యం అని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సిబ్బందికి సూచించామన్నారు. ఈనాటి మొక్కలే రేపటి వృక్షాలని, భావితరాలకు ఆహ్లాదకరమైన పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడానికి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ



కార్యక్రమంలో ఏఎస్ఐ యాదగిరి, హెడ్ కానిస్టేబుల్ జగన్మోహన్ రెడ్డి, గజ్వేల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్, బీజేపీల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు

**బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు**



గద్వాల సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర): కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పి కొట్టాలని బీఆర్ఎస్ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు అన్నారు. మంగళవారం గద్వాల పట్టణంలోని కృష్ణవేణి చౌక్ దగ్గర నల్ల బ్యాడ్జీలు ధరించి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి, రహదారిపై ధర్నా చేసి, నిరసన తెలిపి, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక అంతాతప్పుల తడకగా ఉన్నదని విమర్శించారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఓర్వలేక కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు కుట్రపన్నుతున్నాయని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టుల నీటిని ఆంధ్రప్రదేశ్ కు తరలించడానికి చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి, కేంద్రంలోని నరేంద్రమోదీ దగా చేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి అప్పగించే కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ ను బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు. రోజుకో మాటతో కమిషన్ల పేరిట రాజకీయం చేస్తు

# విలేకరి మృతికి సంతాపం



కల్లూరు, సెప్టెంబర్ 02(విజన్ ఆంధ్ర): మండల పరిధిలో లింగాల గ్రామ పంచాయితీ కి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ వేము మోహన్ బాబు( 39 )అకాల మృతికి మండలానికి చెందిన ప్రముఖ దిన పత్రికలు,ఎలక్ట్రాన్ మీడియా విలేకరులు నల్ల బ్యాడ్జీలు ధరించి పార్థివ దేహానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. అతి తక్కువ కాలంలో మరియు తక్కువ వయసులో అందరి ఆదరాభిమానాలను పొందిన విలేకరి అని గుర్తుకు చేసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ చరవాణి ద్వారా కుటుంబాన్ని పరామర్శించారు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం మృతుని సోదరుడు వేము కృష్ణ కు మనోధైర్యం చెప్పారు.మండల తహసిల్దార్ పులి సాంబశివుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ దేవి వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు పార్థివ దేహానికి నివాళులు అందించారు.

# మల్లయ్య నగర్ కాలనీలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

**దర్శించుకున్న మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్**

బోడుప్పల్, సెప్టెంబర్ 2(విజన్ ఆంధ్ర): వినాయక చవితిని పురస్కరించుకొని మంగళవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మల్లయ్య నగర్ కాలనీలో గణనాథుని పూజలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు మాజీ మేయర్ మాట్లాడుతూ గణపతి నవరాత్రులు మన సమాజంలో ఐక్యత, సత్సంకల్పాలకు ప్రతీక. ఇలాంటి పండుగలు ప్రజలంతా ఒక చోట కలిసేలా చేసి, సాంప్రదాయ విలువలను కొనసాగిస్తాయి. కార్పొరేషన్ అభివృద్ధి కోసం నా వంతు కృషి ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వంగుప్త, కాలనీ వాసులు మిట్టపల్లి సురేందర్ రెడ్డి, ప్రవీణ్, కృష్ణ, శ్రీధర్, ప్రమోద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# చందుర్తి మండలంలో ఘనంగా కుంకుమ పూజ

వేములవాడ ఆర్ సి సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర) : గణేష్ నవరాత్రుల్లో భాగంగా చందుర్తి మండలంతో పాటు వివిధ గ్రామాలలో మంగళవారం కుంకుమ పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. చందుర్తి మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో కొలువైన గణనాథుడికి అర్చకులు రాజూరి సద్గుణాచారి వేదమంత్రోచ్ఛారణలతో మంగళవారం 20 మంది ఆడపడుచులు అత్యంత భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. అనంతరం హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో రెయిన్బో యూత్ సభ్యుల ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మహిళలు కుంకుమ పూజలో పాల్గొన్నారు. అనంతరం గణనాథుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జోగాపూర్ గుడిపేట కుంకుమ పూజ సహారా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు అమరబంద విజయ్,శ్రీకాంత్,నవీన్, మధు, వంశీ, అఖిల్, వర్ధన్,వరుణ్,విష్ణు, నాగరాజు,జలంధర్, పాల్గొన్నారు. సనుగుల గ్రామం లో రేణుక ఎల్లమ్మ వాడాలో ఆదర్శ యూత్ క్లబ్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో కుంకుమ పూజ ఘనంగా జరిగింది.



## జిన్నారం మున్సిపల్ కమిషనర్ తిరుపతికి ఘన సన్మానం

**ఘనంగా సన్మానించిన మంగంపేట్ మాజీ వార్డు మెంబర్ పంబాల గణేష్ ముదిరాజ్ - జిన్నారం మున్సిపల్ లోని అన్ని గ్రామాలనుఅభివృద్ధిచేయాలని కోరారు.**



బిజిన్నారం/సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర న్యూస్ ప్రతినిధి)లి జిన్నారం మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ తిరుపతిని శాలువతో మంగంపేట్ మాజీ వార్డ్ మెంబర్ పంబాల గణేష తిరుపతిని సన్మానించారు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం జిన్నారం మున్సిపల్ పరిధిలోని అన్ని గ్రామాలను అన్ని రకాలుగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వం నిర్వహిస్తున్న పథకాలు పేద ప్రజలకు అందేలా వారికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మున్సిపల్ పరిధిలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరారు.

# యూరియా ఇస్తారా.. ఆందోళన చేయాలా..?

## -కలెక్టర్‌ను ఫోన్‌లో అడిగిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి, సెప్టెంబర్ 2(విజన్ ఆంధ్ర): రైతులు యూరియా కోసం రోజుల తరబడి సొసైటీ దగ్గర పడిగాపులు కాస్తున్నారు.. రాత్రింబవళ్ళ ఇల్లు ఒదిలి రోడ్ల మీదనే పడుకుంటున్నారు.. ఎండనకా వానసకా యూరియా కోసం రైతులు అరిగోస పడుతున్నా మీ అధికారులు కనీసం యూరియా ఇయ్యకుంటా...కనికరం చూపుతలేరు.. జెర మీరైనా రైతుల పట్ల జాలి చూపండి.. వాళ్ళకు ఇయ్యాల్సిన యూరియా ఇయ్యండి. అదును దాటితే యూరియా ఎందుకు.. వాళ్ళు ఏమి చేసుంటారు.. ఇక మీరే వాళ్ళకు యూరియా బస్తాలు ఇస్తారో ఇయ్యరో చెప్పండి.. ఇయ్యనంటే రోడ్డుమీద ఆందోళన కు దిగుతాము.. సర్కారు దిగొచ్చి యూరియా ఇచ్చేదాకా రోడ్డుమీదనే పడుకుంటామని కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఫోన్‌లో మాట్లాడారు. నియోజకవర్గ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వెళుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కు పాలకుర్తి సొసైటీ వద్ద యూరియా కోసం పడిగాపులు పడుతున్న రైతులను చూసి చలించి సొసైటీ వద్దకు వెళ్ళి రైతులను ఆరా తీసారు. ఎందుకు ఇలా ఉన్నారు అని రైతులను కదిలిస్తే.. రైతులు తమ ఆవేదనను, యూరియా కోసం పడుతున్న కష్టాలను, ఇల్లు వాకిలి వదలి, పంట పొలాలు ఒదిలేసి సొసైటీ వద్ద పడుతున్న యాతనను మాజీ మంత్రి ఎర్రబెల్లికి వివరించారు. దీంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాకు ఫోన్ చేసి మాట్లాడారు. ఇంతకు ముందు మీకు ఫోన్ చేశాను.. మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నాను.. మా రైతులకు సరిపడా యూరియా ఇవ్వకున్నా పర్వాలేదు కానీ కనీసం రైతుకు రెండు బస్తాలు ఇవ్వమని గతంలో కోరానని కలెక్టర్‌కు చెప్పారు. అయినా మా కోరికను మీరు మన్నించలేదు.. సరికదా అసలు యూరియానే ఇవ్వలేదు.. ఇదేమి న్యాయం.. ఇప్పుడైనా ఇయ్యండి.. లేకుంటే ఆందోళన చేస్తామని, పాలకుర్తి రోడ్ల మీదనే పడుకుంటామని కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడంతో కలెక్టర్ స్పందిస్తూ.. ఆందోళన అవసరం లేదని, యూరియా ఇస్తామని చెప్పారు. మీరు చెప్పినట్లు రైతులకు యూరియా ఇవ్వకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని చెప్పి, జిల్లాలోని వ్యవసాయ, సొసైటీ అధికారులతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఫోన్‌లో మాట్లాడారు. రైతులకు తప్పకుండా యూరియా ఇస్తామని అధికారులు దయాకర్ రావుకు మాటిచ్చారు. దయాకర్‌రావు వెంట సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, బీ ఆర్ ఎస్ నాయకులు పసునూరి నవీన్, జరుపుల బాలునాయక్, మాచర్ల ఎల్లయ్య, దొంతమల్ల గణేష్, గర్వందుల మల్లేష్, లాకావత్ వెంకట్, భానోత్ మహేందర్ నాయక్, లాకావత్ నాగరాజు, లావుడ్య సురేష్ తదితరులు ఉన్నారు.

## మంగపేట మండలంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల కమిటీ ఎన్నిక



మంగపేట సెప్టెంబర్ 02 : (విజన్ ఆంధ్ర): మండలంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం కమిటీ ఎన్నిక తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు గా ఎంపెల్లి వీరాస్వామి ప్రధాన కార్యదర్శి గా బోడ రామచంద్రం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి బసరికాని హరికృష్ణ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సన్న హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను ముందు కు తీసుకు వెళ్లాలని అంబేద్కర్ సంఘాలను రాష్ట్రములోని అన్ని గ్రామాలలో బలోపేతం చేయాలనే ఉద్దేశంతో అంబేద్కర్ కమిటీలను నిర్మాణం చేయడం జరుగుతుందని అందులో భాగంగానే మంగళవారం మంగపేట మండలంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మండలం కమిటీ అలాగే సబ్ డివిజన్ కన్వీనర్ బసరికాని హరికృష్ణ మొదుగుబాబు జిల్లా కన్వీనర్ ఎడ్ల నరేష్ లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల సీనియర్ నాయకులు పలు సంఘాల నేతలు పాల్గొన్నారు.

# నిద్రపోతున్న నిఘా..

**నిఘా కళ్లపై నిర్లక్ష్యపు నీడలు..**

**సీసీ కెమెరాలు.. సగమే పనిచేస్తున్నయ్..**

**కొన్ని నెలలుగా నిరుపయోగం..**

**పోలీసులకు సవాలుగా మారిన కేసుల ఛేదన..**

**తీవ్ర నేరాలు జరిగితే గుర్తించడం ఇబ్బందే...**

సూర్యాపేట సెప్టెంబర్ 02:(విజన్ ఆంధ్ర) : శాంతి భద్రతల పరిరక్షణలో సీసీటీవి కెమెరాల పాత్ర చాలా కీలకం. ఒక్క సీసీటీవి వందమంది పోలీసులతో సమానం..అంతటి కీలమైన నిఘా కళ్లకు నిర్లక్ష్యపు నీడలు కమ్ముకున్నాయి. సూర్యాపేట పట్టణంలోని కొన్ని సెంటర్లలో సరైన పర్యవేక్షణ లేక,నిర్వహణ లోపంతో కెమెరాలు పనిచేయని పరిస్థితి వచ్చింది. ఉన్నత అధికారులు పట్టణ శాంతిభద్రతలకు ఎనలేని ప్రాధాన్యతనిస్తూ సీసీ కెమరాలను ఏర్పాటు చేయిస్తే.. ప్రస్తుతం వాటిలో సగం కూడా పనిచేయడం లేదు. దీంతో ప్రధాన కూడళ్లలో, కీలకమైన మలుపుల్లో నేర ఘటనలు జరిగినప్పుడు తగిన సాక్ష్యాధారాలే లభించడం లేదు. సూర్యాపేట పట్టణంలో మొత్తం 130 సీసీ కెమెరాలు ఉంటే అందులో 26 పనిచేస్తే 104 సీసీ కెమెరాలు అలంకారప్రాయంగా మారాయి. పోలీసులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించడంలో చూపించిన చొరవ, ఆర్భాటం.. వాటి నిర్వహణలో చూపించలేకపోయారు. దీంతో అవి క్రమక్రమంగా నిరుపయోగంగా, అలంకారప్రాయంగా మారాయి. కొన్ని కెమెరాలు ఆకాశానికి,నేలకు చూడగా,మరికొన్ని కెమెరాలు తుప్పుబట్టి పోయాయి. ఇంకొన్ని ఏకంగా కనుమరుగయ్యాయి. కెమెరాలకు చెందిన సెటప్ బాక్సులు పిట్టగూళ్లకు నిలయంగా మారాయి. అయినప్పటికీ వాటి గురించి పట్టించుకునేనాథుడే కరువయ్యాడు. ఇదే అదనుగా భావించిన దొంగలు పట్టపగలే రెచ్చిపోతున్నారు. సూర్యాపేట పట్టణంలో పనిచేయని సీసీ కెమెరాలకు మరమ్మతులు చేయించి, ఉపయోగంలోకి తీసుకొచ్చి చోరీలు, చైన్ స్నాచింగ్‌లు,అసాంఘిక శక్తుల ఆగడాలు,యాక్సిడెంట్లు తదితర నేరాలను నియంత్రించేందుకు పోలీసులు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**తీవ్ర నేరాలు జరిగితే గుర్తించడం ఇబ్బందేలే...**

సీసీ కెమెరాలు వినియోగంలో లేని నేపథ్యంలో పట్టణంలో నేరాలు జరిగితే పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారింది. సంఘ వ్యతిరేక శక్తుల కార్యకలాపాలను వనిగట్టడానికి, నేరాలను నిరోధించడానికి ఉపయోగపడే సీసీ కెమెరాలను పునరుద్ధరించి నేరాలను నియంత్రించేందుకు పోలీసులు కృషి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



**పట్టణ సీఐ వివరణలి..**

సూర్యాపేట పట్టణంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. చౌరస్తాలు, వ్యాపార సముదాయాలు,ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలు,బస్టాండ్, సమస్యాత్మక,జనాలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. వ్యక్తిగతంగా ఇండ్ల వద్ద కూడా సీసీలను బిగించుకోవాలి. పట్టణంలో నూతనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలి. సీసీల నిర్వహణ కోసం అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలిపారు. ఒక ప్రముఖ వ్యాపార వేత్త సహాయంతో త్వరలో పట్టణంలో పూర్తిస్థాయిలో పనిచేయని సిసి కెమెరాలను తొలగించి నూతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు.

# హుస్నాబాద్ లో మండల స్థాయి క్రీడలు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 2 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల యువజన క్రిడల పోటీలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కోకో, కబడ్డీ, వాలీబాల్ పోటీలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, ఎంఈఓ మనీల ప్రారంభించారు. హుస్నాబాద్ ప్రభుత్వ పాఠశాల, బాలికల పాఠశాల, సెయింట్ జోసెఫ్ స్కూల్ పాఠశాలల మైదానాలలో మూడు రోజులపాటు ఈ క్రీడా పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని మండల, జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. కేడం లింగమూర్తి మాట్లాడుతూ హుస్నాబాద్ ను క్రీడా హబ్ గా మార్చేలా మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి చేస్తున్నారన్నారు. హుస్నాబాద్ మినీ స్టేడియాన్ని అభివృద్ధి చెయ్యడంతో పాటు, సిద్దిపేట, అక్కన్నపేట రోడ్ల వైపు మరో రెండు మినీ స్టేడియాలను ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. క్రీడలు శారీరిక, మానసిక ఆరోగ్యానికి దోహదపడతాయన్నారు.

# గజ్వేల్ బస్తీ దవాఖాన...

## ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి



స్టేషన్ ఘన్ పూర్, సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర): వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నడిన పోరాట యోధులను అవమానపర్చే బీజేపీ మతోన్మాద శక్తుల కుట్రాలను ఎండగట్టాలని కమ్యూనిస్టు శ్రేణులకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పిలుపునిచ్చారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం పార్టీ జెండాను రాపర్తి రాజు ఎగురవేశారు. మండల కార్యదర్శి మునిగేల రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాజు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ప్రజా ఉద్యమాలలో సీపీఎం ముందుకు పోతున్నాదని అన్నారు. నిజాం నిరంకుశ పాలను ఎదిరించి రజాకారులకు ముచ్చెమటలు పట్టించి నీ బాంచన్ కాల్మొక్త దొర అనే బానిసత్వాన్ని ఎదిరించి తిరగబడిన గొప్ప వీరులను కన్నా ప్రాంతం జనగామ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగు వేలమంది అమరులైనరని,10 లక్షల ఎకరాల భూమిని పంచి, పేదప్రజలకు పంచిన చరిత్ర ఎర్రజెండాది అన్నారు. ఇంతటి చరిత్రను వక్రీకరిస్తూ బిజెపి హిందువులకు ముస్లింలకు జరిగిన చరిత్ర అంటూ పక్కదారి పట్టిస్తున్నారని సాయుధ పోరాట చరిత్ర గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని అన్నారు.

ఈనెల 17న జనగామలో వీర తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల భారీ బహిరంగ సభ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరగనున్నదని అఖిలభారత కార్యదర్శి యంఏ బేబీ హాజరయ్యే ఈ బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుండి వేలాది మంది హాజరు కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య మండల కమిటీ సభ్యులు కత్తుల రాజు, తోడంగేల ఐలయ్య, నరసింహులు, కత్తుల రాజు, చిలుముల్ల భాస్కర్, మంద మహేందర్, రైతు సంఘం మండల కార్యదర్శి లింగనబోయిన కుమారస్వామి, నెలమంచ వెంకట్ రెడ్డి, బూసెట్టి రాంబాబు, దైద కుమార్, జిల్లాపల్లి కొమురయ్య, బొంకూరు శీను తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిమండలప్రజలకుమెరుగైనవైద్యం సేవలు అందించాలి

## భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తిసుధాకర్

నేలకొండపల్లి సెప్టెంబర్ 2 విజన్ ఆంధ్ర ప్రతినిధి నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుంచి నేలకొండపల్లి లో ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు వస్తున్న రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరుతూ మంగళవారం స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కు నేలకొండపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ. గత 15రోజులుగామండల వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు డెంగ్యూ, మలేరియా,విష జ్వరలతో బాధపడుతున్నారని. ప్రభుత్వ అసుపత్రి లో రోజు రోజుకు ఓపిపెరుగుతుందని వచ్చిన వారికి వైద్య అధికారులు సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని సుధాకర్ కోరారు.ఒక్క రోజు 300 ఓపి ఉంటే అందులో దాదాపు100 మంది పేషెంట్లు వైరల్ జ్వరం తో వస్తున్నారని. ఇక్కడికి వచ్చే వారంతా దాదాపు పేదవారినని వారికి మెరుగైన వైద్యంతో మందులు అందుబాటులో ఉ oడే విధంగా చూడాలని సుధాకర్ కోరారు.రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్యం పై దృష్టి సారించి ప్రజలు రోగుల బారి నుంచి కాపాడలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేలకొండపల్లి మండల కార్యదర్శి బజా రామకృష్ణ, ఉపాధ్యక్షుడు కొంద



హర్ష వర్దన్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కందర బోయిన వెంకట రమణ, ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరాత్నం,మండల నాయకులు గోపి,నాగసాయి, సూరిబాబు,వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు మెరుగైన వైద్య సేవలందిస్తుంది: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్: విజన్ ఆంధ్ర. సెప్టెంబర్ 02. అనారోగ్యానికి గురైన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ నందనవనం కు చెందిన రమేష్ కీళ్ళ కు సంబంధించిన అనారోగ్యానికి చికిత్స నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ద్వారా దరఖాస్తు చేశారు. మంజూరైన2 లక్ష ల రూపాయల అనుమతి పత్రాన్ని మైథిలి కుటుంబ సభ్యులకు సోమవారం కార్యాలయంలో అందజేశారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి తోడ్పడుతుందని అన్నారు...



# కరెంట్ షాక్ ఘటనలో

## గాయపడ్డ వెంకట రమణ ని ఆదుకోవాలి- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి

ఉప్పల్ సెప్టెంబరు 2 (విజన్ ఆంధ్ర): ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంతాపూర్ కరెంట్ షాక్ ఘటనలో గాయపడ్డ వెంకట రమణ ని ఆదుకోవాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఉప్పల్ ఎమ్మార్వో కార్యాలయం కి వెళ్లి వెంకటరమణ ను గాయపడ్డ జాబితాలో చేర్చాలని ఎమ్మెల్యే అధికారులను కోరడం జరిగింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. అలాగే గాయపడ్డ వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి అని ఆయన అన్నారు. వారు కోలుకునే వరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు.వారికి అన్ని విధాలా అండగా ఉ oటాను అని హామీ ఇచ్చారు.

# రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ, సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర): జడ్చర్ల కోదాడ రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి రోడ్డు విస్తరణ కోసం చేసిన గుర్తులను పరిశీలించి, పలువురు భవన యజమానులను నష్టపరిహారం సొమ్ము అందిందా లేదా అన్న విషయం స్వయంగా అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా చేపట్టిన రోడ్డు విస్తరణలో నష్ట పరిహారం సొమ్ము దక్కిన యజమానులు తమ నిర్మాణాలు తొలగించి సహకరించాలని కోరారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదుట అంబేద్కర్ భవనము కోసం గుర్తించిన స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు వాటర్ ఫౌంటెన్ నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ నష్ట పరిహారం పొందిన భవనాల యజమానులు ఆర్ అండ్ బీ నిబంధనల మేరకు భవనాలు తొలగించడంతో పాటు మున్సిపల్ శాఖ నిబంధనల మేరకు సెట్ బ్యాక్ వదిలి కొత్త నిర్మాణాలు చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు 33 కోట్ల మేరకు లబ్ధిదారులకు నష్ట పరిహారం అందజేశామని, వారసత్వ వివాదాల కారణంగా మరో 6 కోట్ల మేరకు చెల్లింపులు జరపాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్ఐ ఠాకూర్ రామక్రిష్ణ, సర్వేయర్ ఖదిర్, తదితరులు పాల్గొన్నారు.

# ఓం గణపతి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

స్టేషన్ ఘన్ పూర్, సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండల కేంద్రంలోని ఓం గణపతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్థానిక ఎస్సైలు బి.వినయ్ కుమార్, రమేష్ లు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పొన్న పద్మావతి మధుకుమార్, పొన్న లావణ్య గౌతం కుమార్ దంపతులు అన్నదాన వితరణ చేసిన కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ గట్టు రమేష్, కమిటీ సభ్యులు పొన్న శ్రీకాంత్, పొన్న శ్రీనివాస్, పొన్న రవి, నీల నరసింహులు, టెంటు రమేష్, గణేష్, పొన్న శివ వెంకటేష్, దేవుడు శివ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు : ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ లోని వైఎస్ఆర్ విగ్రహం నందు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల అందరి గుండెల్లో చెరగని ముద్ర వేసుకొని ఎప్పటికీ సజీవంగా ఉంటారని, వారి పరిపాలన ఎంతోమంది రాజకీయ నాయకులకు ఆదర్శనీయమని అన్నారు. వారు అమలు చేసిన సంక్షేమ పథకాలు ఎంతోమంది రైతుల, నిరుపేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాయని, వారి లాంటి ప్రజా నాయకులు మళ్ళీ రారని, వారి సిద్ధాంతాలను బావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మన అందరికీ ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఈనెల 5 న అల్లకొండ ఆలయంలో అన్నదానం

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) సెప్టెంబర్ 02 :- భారత దేశంలోనే 4వ ఆలయంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీ నిమిష%శీ%భ దేవి ఆల యంలో ఈనెల 5 న అల్లకొండ ఆలయంలో ఉదయం 9 గం,, అమ్మవారికి అభిషేకం తో పాటు విశేష పూజలు ఉంటాయని ఆలయ పూజారి బి. కృష్ణ రావు తెలిపారు.

" అల్లకొండ పురీ రమ్యా నగై:
నవబి రావృతా !
తత్రేషా తు మహాదేవి నిమిషాంబా ప్రతిష్ఠితా!! "

నిజామాబాదు జిల్లా బాల్కొండ లో తొమ్మిది నల్ల రాతి ఏతైనా కొండల మధ్యన 524 సంవత్సరాల నుండి కొలువై ఉన్న శ్రీ నిమిషా%శీ%భ ఆలయంలో 2018 ఏప్రిల్ నుండి ప్రతినెల మొదటి శుక్రవారం అన్న దానం కొన సాగుతు ఉండటం విశేషం.

ఈ నెల 5న శుక్రవారం ఆలయంలో టోకెన్ నం (62) భీంగల్ కు చెందిన "వశిష్ఠ మహాముని గోత్రానికి" చెందిన బ్రహ్మ రౌతు రాధా కిషన్, సుజాత,కుమారులు తరుణ్ కుమార్, వర్షత్,అల్లుడు పోలకొండ వామన్ వర్మ,సుకన్య,

కూతురు అద్విక,కూతురు అల్లుడు పెళ్లిరోజు సందర్భంగా అన్న దానం చేస్తున్నారు.

"నాది నాది యనుచు స్వార్ధబుద్ధి కలిగి...కోట్లు కూడబెట్ట కోర్కెలణచి...కాసుయైనరాదు కాటికిన్ నీతోడు... నిశ్చయంబు గాను నిముషదేవి" (నాది... నాది.... అనీ స్వార్ధంతో కోట్ల రూపాయలు కూడబెట్టు కుంటూ నా ఆస్తి నా వాళ్ళు... అనుకొంటూ భ్రమలో ఉ ండే ఓ మనిషి ఉన్నప్పుడే కడుపు నిండా తినకుండా నీ కోరికలు అనుచు కొని,కూడా బెట్టు కున్న దనంలో ఒక్క రూపాయి కూడా నీ అంతిమ సమయంలో నీ వెంట రాదూ ఇది నిజమే కదా నిమిషంభ. )కనుక మానవ జన్మ నెత్తి ఎంత స%శీ%పాధించా వనేది కాదని శ్రీ నిమిషంబ దేవికి ఏం చేశావనేది ముఖ్యమని అలాగే సమాజం నీకే%శీ% ఇచ్చిందని కాదు నవమాజానికి నీవేం చేశావానేది ముఖ్యం మని ఆలయ సేవకులు బి. ఆర్. నర్సింగ్ రావు ఈ సందర్భంగా భక్తులకు వివరించారు.



## నర్మాలలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయం ఆకస్మిక తనిఖీ

-పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
-సులభ పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలి
జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



గంభీరావుపేట సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర)విద్యార్థులకు సులభమైన పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలని, అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేట మండలం నర్మాలలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని అన్ని తరగతి గదులు, వంటగదిని స్వయంగా తిరిగి పరిశీలించారు.పాఠాలు బోధిస్తూ...ప్రశ్నలు అడిగి.. సమాధానాలు రాబట్టి. 7,8,9,10 తరగతులలోని విద్యార్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్, హిందీ పాఠాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు హిందీ టెక్స్ట్ బుక్ లోని పాఠ్యాంశాన్ని చదవలేకపోవడం గమనించి టీచర్ పై అసహనం వ్యక్తం చేశారు.

భవనం పైకప్పు లీకేజీ కాకుండా మరమ్మత్తు చేయించాలి.విద్యాలయం గదుల్లోకి దోమలు, పురుగులు, పాములు రాకుండా కిటికీలను రిపేర్, మెష్ లు ఏర్పాటు చేయించాలని, వాటర్ లీకేజీలు, బిల్డింగ్ మీద నీరు నిల్వకాకుండా రూఫ్ లీకేజీ కాకుండా మరమ్మత్తు (వాటర్ ప్రూఫింగ్) చేయించాలని అధికారులకు సూచించారు. విద్యాలయం, సిబ్బంది క్వార్టర్స్ ఆవరణలోని పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ సెక్రటరీ ని ఆదేశించారు.

15 రోజుల్లో మళ్లీ వస్తా.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. అన్ని పాఠ్యాంశాలపై విద్యార్థులకు పట్టు వచ్చేలా మెరుగైన రీతిలో బోధించాలని ఆదేశించారు. మరో 15 రోజుల్లో విద్యాలయానికి మళ్లీ వస్తానని, తనిఖీ చేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ విజయ సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు తాసిల్దార్ మారుతి రెడ్డి ఎంపీడీవో రాజేందర్, స్థానిక నాయకులు హమీద్, కొమిరిశెట్టి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉంది మాజీ ఎంపిటిసి సభ్యురాలు...



బాన్సువాడ సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర). భూభారతి చట్టం చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉందని మంగళవారం బోర్లం గ్రామ ఎంపిటిసి సభ్యురాలు శ్రావణి దేవేందర్ తెలిపారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ డాక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి (ఐఏఎస్) చేతులమీదుగా రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలు అందుకున్న బోర్లం గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యురాలు శ్రీమతి శ్రావణి దేవేందర్ రెడ్డి. భూభారతి చట్టం చాలా అద్భుత మైనదని బోర్లం గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యురాలు శ్రీమతి శ్రావణి దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. సీ.ఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన భూభారతి రిజిస్ట్రేషన్ చట్టం చరిత్రలోను నిలిచిపోయే విధంగా లోసుగుల ను తొలగించి ప్రజలకు సులభంగా అందుబాటులోకి తేవడం చాలా గర్వకారణం గా భావిస్తున్నాం, అని మాజీ ఎంపిటిసి సభ్యురాలు శ్రావణి పేర్కొన్నారు గత ప్రభుత్వం లో ధరణి వెబ్సైట్ ద్వారా అనేక అక్రమాలకు పాల్పడ్డారని అనేక భూ తగాదాలు జరిగాయని ఆమె తెలిపారు. భూ సమస్యల సత్వర పరిష్కారానికి అనువైన చట్టం భూభారతి చట్టం అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం లో (6) సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న రిజిస్ట్రేషన్ను భూభారతి చట్టం ప్రక్రియ ద్వారా మా అత్తమ్మ విజయమ్మ యొక్క అనువంశికం ద్వారా వచ్చిన భూమిని సులభతరంగా రిజిస్ట్రేషన్ ను 15 నిమిషాల్లో చేసుకోవడం జరిగింది. భూభారతిని చట్టాన్ని ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ లో అత్యుత్తమ రిజిస్ట్రేషన్ సేవలను ప్రజలకు అందిస్తున్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి ( ఐఏఎస్) కి తాసిల్దార్ వరప్రసాద్, నాయబ్ తాసిల్దార్ గంగా ప్రసాద్, సబ్ కలెక్టర్ సిసి లు అంజు, జగన్, ఆర్. ఐ. అశోక్ కుమార్, బోర్లం మాజీ ఎంపిటిసి సభ్యురాలు శ్రీమతి శ్రావణి దేవేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పట్లోళ్ల దేవేందర్ రెడ్డి తల్లి విజయమ్మ, అంబేద్కర్ ప్రెసిడెంట్ కమ్మరి నర్సింలు, బోర్లం మాజీ మజీద్ సెక్రెటరీ సయ్యద్ మంజూరు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై సిబిఐ విచారణ కేసును వెనక్కి తీసుకోవాలి

### భారత రాష్ట్ర సమితి పార్టీ డిమాండ్...



బాన్సువాడ సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ మండల కేంద్రం లో మంగళవారం కాళేశ్వరం పై సిబిఐ విచారణ కేసు ను వెనక్కి తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి ప్రతినిధులు భారీ నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. బాన్సువాడ నియోజకవర్గం లోని బీర్కూర్, కోటగిరి, రుద్రూర్, వర్ని, చందూర్, మోస్రా, మండల కేంద్రంలో, అదేవిధంగా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ నివేదిక సీబీఐ విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి చేస్తున్న విధానాన్ని వ్యతిరేకిస్తూ మండల కేంద్రం లో బస్టాండ్ వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి నాయకులు జుబేర్, అంజిరెడ్డి, గుడిసెల నరసింహులు గౌడ్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం 420 హామీలు 13 గ్యారెంటీ లు అమలు చేయాలని కోరుతూ 14 సంవత్సరాలు కొట్లాడిన మహా నాయకుడు 10 సంవత్సరాలు దేశంలో అద్భుతమైన పరిపాలన అందించిన మహా నాయకుడు కెసిఆర్ అలాంటి మహా నాయకుడు పైన సీబీఐ విచారణ కేసు వెనకకి తీసుకోకపోతే రాష్ట్రం లో ఉన్న ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేను అడు గడుగునా అడ్డు కుంటామని, రాబోయే రోజుల్లో వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లో ఉన్నాయని మండల భారత రాష్ట్ర సమితి పార్టీ తరఫున హెచ్చరిస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు గుడిసెల నర్సింలు గౌడ్, టేకుర్ల సాయిలు, వెంకట్, అల్లం రాములు, గంగాధర్, లక్ష్మణ్, అంబర్ సింగ్, మంగళ సాయి, భూమయ్య, వడ్డే కుమార్, బాన్సువాడ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జుబేర్, అంజిరెడ్డి, రమేష్ యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదారు నుండి భూమిని కొనుగోలు చేశాము



మిర్యాలగూడ, సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర): పట్టాదారు నుంచే భూమిని కొనుగోలు చేశామని కొనుగోలుదారుడు మహమ్మద్ రిజ్వాన్, ఏం రఫీఎం లు అన్నారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వంశాపారపరంగా వచ్చిన పాలేటి కృష్ణ మోహన్ రావు అనే పట్టాదారు నుండి నవంబర్ 2024లో సర్వేనెంబర్ 741 లో 21 గుంటలు కొనుగోలు చేశామని తెలిపారు. భూమికి సంబంధించిన నాల కన్వెర్షన్ అనంతరమే రిజిస్ట్రేషన్ చేసుకున్నామన్నారు. భూమిక చేసినట్లు చేస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదన్నారు. వారే కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. మేము ఎవరి భూమిని కబ్జా చేయలేదని డబ్బులు చెల్లించి భూమిని కొనుగోలు చేశామని తెలిపారు. దానికి సంబంధించిన అన్ని ఆధారాలు, డాక్యుమెంట్ తమ వద్ద ఉన్నాయని కోర్టులో కేసు నడుస్తుందని, కోర్టు ఇచ్చినా ఇంజక్షన్ ఆర్డర్ ద్వారానే భూమి పై హద్దులు పెట్టుకొని ఫినిషింగ్ చేసుకున్నామని తెలిపారు. మా భూమికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు పోలీసులకు సమర్పించామని చెప్పారు. ఈ భూవివాదంలో అధికార పార్టీ నాయకులకు ఎలాంటి సంబంధం లేదన్నారు. మా భూమిని మేము కాపాడుకుంటున్నాము తప్ప ఎవరి భూమిని కబ్జా చేయలేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో షకీల్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



నేలకొండపల్లి సెప్టెంబర్ 2విజన్ ఆంధ్ర ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం ప్రముఖ సినీ నటుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు పొట్టి శ్రీరాములు సెంటర్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి టపాకాయలు కాల్చారు. ఈ కార్యక్రమానికి నేలకొండపల్లి మండల పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షుడు మాగం కళ్యాణ్. వీ నరేష్. బాలు గౌడ్. ఉదయ్ గౌడ్. ఉమహేష్ బజ్జీల మహేష్ అభిమానులు పాల్గొన్నారు

## గంభీరావుపేట మండలంలోని భారీ వర్షాలు, వరద ప్రవాహంతో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ లైన్ ల పరిశీలన. -పశువులను నీటి ప్రవాహ ప్రదేశాలకు తీసుకువెళ్లవద్దు -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

గంభీరావుపేట సెప్టెంబర్ 2 ( విజన్ ఆంధ్ర)ఇటీవల భారీ వర్షాలు, వరదల ప్రవాహంతో గంభీరావుపేట మండలంలో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ పరికరాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం పరిశీలించారు. నర్మాల నుంచి లింగన్నపేట వెళ్లే రహదారి మొత్తం వరదలకు పాడైంది. రహదారులు, మిషన్ భగీరథ పైప్ లైన్లు, విద్యుత్ పరికరాలకు వెంటనే మరమ్మతు చేయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పనులు వేగంగా పూర్తి చేసి నీటి, విద్యుత్ లైన్ లను పునరుద్ధరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. వర్షాలు తగ్గే వరకూ పశువుల కాపరులు నీటి ప్రవాహం ప్రదేశాలకు జీవాలను తీసుకువెళ్ళవద్దని సూచించారు. రైతులు, ప్రజలు, మత్స్యకారులు వరద ప్రవాహాల వద్దకు వెళ్లకూడదని పేర్కొన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంబడిగంభీరావుపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ



రాజేందర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లగూడెం గ్రామంలో ఘనంగావై ఎస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

నేలకొండపల్లి సెప్టెంబర్ 2 విజన్ ఆంధ్ర ప్రతినిధి : నేలకొండపల్లి మండల పరిధిలోనికోరుట్లగూడెం గ్రామంలో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజుఆధ్వర్యంలో మంగళవారంఘనంగానిర్వహించారు. కార్యక్రమానికిముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్రయువజన కాంగ్రెస్ కార్యదర్శిజెర్రిపోతుల అంజనిహజరయ్యారు. ముందుగా మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు రాజశేఖర్ రెడ్డి మరణించిన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండిపోయారని. ఆనాడు పాదయాత్ర చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డి కే దక్కుతుందని వారు చెప్పారు. ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని వారు పేర్కొన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా లక్షలాది మంది కి ఊపిరి పోసిన మహానుబావుడని వారు కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్ళు, ఉచిత కరెంటు, పేద విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో నిలిచిన మహానేత రాజశేఖర్ రెడ్డి అని వారు కొనియాడారు. రైతులకు రుణమాఫీ చేసి వారి కళ్ళలో ఆనందం నింపిన రాజశేఖర్ రెడ్డి గారిని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని చెప్పారు. ఆయన చూపిన బాటలోనే అందరం నడవాలని వారు పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమములో నేలకొండపల్లి మండలం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మార్తి కోటి, మహిళా నాయకురాలు కణతాల లీలావతి, మార్తి వెంకటరామయ్య, గుండా శంబయ్య, సుంకర భూచక్రవర్తి, వెలిశాల నాగేశ్వర్ రావు, షేక్ నాగుల్ మీరా, షేక్ లాల్ పాషా, షేక్ మహబూబ్ పాషా, షేక్ షాజహాన్, మార్తి శ్రీను, బచ్చలకూరి ప్రసాద్, బచ్చలకూరి నాగేశ్వరరావు, బచ్చలకూరి ప్రతాప్, షేక్ నజీర్, దామోదర వెంకన్న, చిట్టెంశెట్టి శ్రీనివాస రావు, వెలిశాల వెంకటరామయ్య, షేక్ రియాజ్, మార్తి పుల్లయ్య, సత్యాల శ్రీకాంత్, గడిపల్లి శ్రీను, బచ్చలకూరి అశోక్, పగిడికత్తుల వెంకటేశ్వర్లు, బచ్చలకూరి వంశీ, బచ్చలకూరి నందీవ్, బచ్చలకూరి వీరబాబు, చెరుకువల్లి వీరబాబు, కొత్తపల్లి సాయి , గుండ కోటి, మార్తి కొల్లయ్య, మీసాల విజయ్, దండ్యాల ఉమేష్, బచ్చలకూరి నరేష్, జక్కులూరి శ్యామ్, బచ్చలకూరి వినయ్ తదితరులు పాల్గొన్నారు...

## మానేరులో గల్లంతైయిన వ్యక్తి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సాయం

**సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రూ. 5 లక్షల చెక్కు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా -వరదలో మృతి చెందిన పశువుల యజమానులకు రూ. లక్ష 50 వేల పరిహారం చెక్కుల పంపిణీ**

గంభీరావుపేట సెప్టెంబర్ 2 ( విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద పంపుకాడి నాగయ్య మానేరు దాటుతూ గల్లంతు అయ్యారు. ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు ఐదు శాఖల అధికారులు, సిబ్బందితో ఇప్పటికే వెతుకుతున్నారు. ఈ సందర్భంగా పంపుకాడి నాగయ్య భార్య లక్ష్మీకి రూ. ఐదు లక్షల విలువైన చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం అందజేశారు.

పశువుల యజమానులకు. గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన గడ్డమీది మణెమ్మకు చెందిన రెండు పశువులు, ప్రవీణ్ గౌడ్ కు చెందిన ఒక పశువు వరదలో గల్లంతు అయ్యాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం చెక్కులు గడ్డమీది మణెమ్మకు రూ. లక్ష, ప్రవీణ్ గౌడ్ కు రూ. 50 వేల విలువైన చెక్కును జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ విజయ సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు జిల్లా పశువుల సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి తాసిల్దార్ మారుతీ



రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమద్ , జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, తోపాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు యూరియా బాధలు తప్పించండి....

### బిఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ విజ్ఞప్తి



నేరేడుచర్ల సెప్టెంబర్ 02 విజన్ ఆంధ్ర : కేంద్రంలో..రాష్ట్రంలో జెండాలు మారిన అజెండాలు మారిన ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా రైతా%శీ%గానికి తిప్పలు తప్పడం లేదని ఇంకా ఎన్నాళ్ళు ఈ రైతుల గోస అని నవీన్ కుమార్ ప్రశ్నించారు మంగళవారం నాడు ఆయన నేరేడుచర్లలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం నందు యూరియా కోసం గంటల తరబడి క్యూలో నిలబడుతున్న రైతుల గోసను చూసి అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం యూరియా కోసం రైతుల పడుతున్న నరక యాతన చెప్పనలవి కాదని యూరియా విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోబూచులాడుతున్నాయని నిజానికి యూరియా సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్రానిదేనని, కానీ కేంద్ర ప్రభుత్వం మేము ఇవ్వాల్సిన ఏరియా కంటే ఎక్కువ ఇచ్చామని వారు ప్రకటిస్తే ఇవ్వాల్సిన కోట ఇవ్వలేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తుందని ఇందులో నిజా నిజాలు అవసరం ఉన్నారని అందువల్ల ఒక కమిషన్ వేసి ఎవరు తప్పు చేశారో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరు తప్పు చేశారో ఆ పార్టీని నిర్బంధంగా త్రోసిపుచ్చాలని ఆయన పిలుపునిచ్చారు నీచ రాజకీయాలకు పాల్పడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రైతాంగం తగు బుద్ధి చెప్పాలని రైతాంగం జీవితాలతో ఆటలాడుతున్న పాలకుల దమన నీతికి తగు గుణపాఠం ఈ నెలలోనే నేర్పాలని వ్యవసాయ శాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ నాయకులు పల్లెపంగు నాగరాజు, రాంరెడ్డి ఇంజమూరి శంకర్, పగిడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం మీద కేసీఆర్ పైన పెట్టిన కేసును ఖండిస్తున్నాం



నర్సాపూర్ 2 సెప్టెంబర్ (విజన్ఆంధ్ర) నియోజకవర్గంలోని మండల దౌల్తాబాద్ పట్టణంలో మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ గారి పై సిబిఐ అక్రమ కేసును ఖండిస్తూ హత్నూర మండల %దీ=రా% పార్టీ శ్రేణులు కాంగ్రెస్ అంటేనే మోసం ్న ఇలాంటి అసమర్థ పాలనలో కాళేశ్వరం పైన కుట్ర చేస్తోంది. కాళేశ్వరం అంటే్న 3 బ్యారేజ్ ల్లు 15 రిజర్వాయర్లు్న 21పంప్ హౌస్ ల్లు 203 కిలోమీటర్ల సొరంగా్న 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్ ్న 141 %వీజ% ల స్టోరేజ్ ఇంత పెద్ద ప్రాజెక్టు లో ఒక్క బ్యారేజీలోని 3పిల్లర్లు కుంగితే మొత్తం ప్రాజెక్ట్ పోయినట్టా.?రాష్ట్రంలో మిషన్ భగీరథ నీళ్ళు ఎక్కడివి.?్న కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డనే కాదు అది అందులో ఒక భాగం్న కాళేశ్వరం పైన కాలయాపన చేసి మొత్తం గోదావరి జలాలను ఆంధ్ర కి తీసుకెళ్లే కుట్ర జరుగుతుంది్న కాళేశ్వరాన్ని సిబిఐ కి అప్పజెప్పడం అంటే ఈ ప్రాజెక్టును ఎండబెట్టడమే ్న అక్కడేమో రాహుల్ గాంధీ సీబీఐ మోడీ చేతిలో ఉంది అంటుంటే ఇక్కడేమో రేవంత్ రెడ్డి సిబిఐ కి కాళేశ్వరం అప్పజెప్పడం అనేది ఒక పెద్ద నాటక వ్యవహారం జరుగుతుంది్న కాళేశ్వరం మొత్తం 94 వేల కోట్లు ఖర్చు అయితే ఒక లక్ష కోట్లు అవినీతి అనడానికి సిగ్గుండాలి్న మేడిగడ్డకు సుమారుగా 150 నుండి 200 కోట్ల రిపేరు ఖర్చు అవుతుంది అది కూడా మేడిగడ్డ నిర్మించిన కంపెనీ నే భరిస్తుందని చెప్పినా ఎందుకు రిపేరు చేయటం లేదు.?్న అసెంబ్లీలో మా బీఆర్ఎస్ పార్టీ నాయకులు అడిగిన ఏ ఒక్క ప్రశ్నకు అయినా సరిగ్గా సమాధానం చెప్పలేక సి.బి.ఐ కి అప్పచెప్పారు.!్న ఘోష్ కమిషన్ కూడా చెప్పింది రిపేర్ చేయాలి అన్ని ఒక్క బ్యారేజ్ రిపేరు చేస్తే మిగతా ప్రాజెక్టు అంత ఓకే అని కదా అర్థం్న తెలంగాణ తెచ్చుకుందే నీళ్ల కోసం.. ఇప్పుడు అదే నీళ్ళు ఆంధ్రాకి తరలుస్తూ మనం గోసపడే రోజులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తుంది్న నాడు కేసీఆర్ రైతులకు యూరియా బస్తాలు ఇస్తే నేడు రేవంత్ రెడ్డి ఢిల్లీకి డబ్బులు బస్తాలు మోసుకుపోతుండు ఈ కార్యక్రమంలో జిల్లా మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా తదితరులు పాల్గొన్నారు

# నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బి ఆర్ఎస్ నుండి కాంగ్రెస్లో చేరికలు



నర్సాపూర్ 2 సెప్టెంబర్ (విజన్ఆంధ్ర) నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం చేపడుతున్నటువంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని తురకల ఖానాపూర్, తాహెరా?న్పేట్ గ్రామాలకు చెందిన పలువురు బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాలు ఆకర్షితులై నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. విక్రమ్ యాదవ్ అజయ్ యాదవ్ బిక్షపతి ఆంజనేయులు ధీరజ్ రఘు కృష్ణ రాజు హిమాయత్ పటేల్ నగేష్ టి కృష్ణ శ్రీకాంత్ సురేందర్ బి కృష్ణ కోనంపేట్ నర్సింలు తదితరులను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని హామీ ఇచ్చారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సైనికుల పనిచేసి పార్టీ గెలుపు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కర్రే కృష్ణ మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు ఎం. ఏ. హకీమ్ చింతల కరుణాకర్ రెడ్డి మరియు కోణ్యాల వెంకటేష్ చంద్ర గౌడ్ నరసింహారెడ్డి మణిదీప్ కుటంలో వెంకటేష్ యాద గౌడ్ సతీష్ రంజిత్ రెడ్డి శ్రీకాంత్ ఆంజనేయులు నాగారం నర్సింలు తదితరులు పాల్గొన్నారు .

# మినీ ట్యాంక్ బండ్ పనులను పున: ప్రారంభించాలి

**పట్టణ మురుగునీరును చెరువులోకి వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలి**

**పనుల అవకతవకలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి**

**పల్లె వెంకటరెడ్డి సిపిఐ(ఎం)పట్టణ కార్యదర్శి**



హుజూర్ నగర్, సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర) : పట్టణంలోని ఊర చెరువును గత ప్రభుత్వ కాలంలో మినీ ట్యాంక్ బండ్ గా సుందరీ కరణ చేస్తామని 8 కోట్ల నిధులు కేటాయించి,కోట్ల నిధులతో అరకొరగా పనులు చేసి అసంపూర్తిగా వదిలేశారు.వెంటనే మినీ ట్యాంక్ బండ్ పనులను పున: ప్రారంభించాలని సిపిఐ(ఎం)పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి కోరారు. మంగళవారం పార్టీ బృందం మినీ ట్యాంక్ బండ్ ను పరిశీలించిన అనంతరం ఇరిగేషన్ ఈ ఈ అశోక్ కుమార్ కు వినతి పత్రం అందించారు.అనంతరం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి బంగారు షాపుల వరకు వరకు ఉన్న ఇండ్లకు సంబంధించిన మురుగునీరు మొత్తం చెరువులోకి వెళ్లే విధంగా మురుగు కాలువ తీశారు. ట్యాంక్ బండ్ మారుస్తామన్న సమయంలోనే శివాలయం బజారు ప్రజలు,సిపిఐ(ఎం) పార్టీ తరఫున మురుగు కాలువను చెరువు పైభాగం నుండి తీసి అలుగులో వదలాలని ప్రతిపాదన చేసిన, అధికారులు పట్టించుకోకుండా చెరువు కింది భాగంలో ముత్యాలమ్మ దేవాలయం పక్కనే తీశారు.దాంతో ఊరు నీరు మొత్తం చెత్తచెదారం చెరువులోకి చేరిపోతుంది.చిన్నపాటి వర్షం వచ్చిన పెద్ద మురుగు కాలువ నుండి శివాలయం బజార్లో ఉన్న చిన్న మురుగు కలలో కలపడంతో, నీరు అందులో పట్టక ఆ ప్రాంతంలోని ఇండ్లు నీట మునిగిపోతున్నాయి.గత వర్షాలకు ఇండ్లతోపాటు,పరపతి సంఘంలో నిల్వ ఉన్న ఎరువులు తడిసిపోయి 80 వేల నష్టం వాటిల్లింది.కట్ట క్రింది భాగం కోతగురైంది.చెరువు కట్టపై వాకింగ్ కొరకు రోడ్డు వేయకపోవడంతో కంపచెట్లతో నిండుకొని వుంది.శివాలయం ఎదురుగా చెరువులో బతకమ్మ ఘాట్ను నిర్మించిన దానిని అసంపూర్తిగా వదిలేయడంతో, అసాంఘిక కార్యక్రమాలక నిలయమైంది.చెరువు మొత్తం కంప చెట్లతో,తూటి ఆకుతో నిండి ఉంది. ఇప్పటికైనా గతంలో చేసిన పనులపై అవకతవకలపై విచారణ చేపట్టి,మినీ ట్యాంక్ బండ్ పనులు పున: ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు శీలం శ్రీను,తుమ్మకొమ్మ యోన, తురక వీరయ్య,చిన్నం వీరమల్లు,సీనియర్ నాయకులు పిట్టల నాగేశ్వరరావు,పట్టణ కమిటీ సభ్యులు రేపాకుల వీరస్వామి, పంగ వెంకటి,చింతకాయల మల్లయ్య,ఇంటి తిరుపయ్య , మీసాల వీరబాబు,గణపవరపు శీను,ఉప్పతల గోవిందు,పాశం వీరబాబు,దుగ్గి వేణు,మునిని శంభయ్య,బానోతు వెంకటేష్ నాయక్,గుగ్గిళ్ళ నరసింహారావు,పంగా కృష్ణ,గుంజా ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా యారవ శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా గుంజ రవీందర్ ఏకగ్రీవ ఎన్నిక...





నేరేడుచర్ల సెప్టెంబర్ 2 విజన్ ఆంధ్ర : సూర్యాపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభ తుంగతుర్తి మండల కేంద్రంలో సోమవారం జరిగింది. ఈ మహాసభలో భవన నిర్మాణ కార్మిక సంఘం (నేరేడుచర్ల వాసులు)జిల్లా ఉపాధ్యక్షులుగా యారవ శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులుగా గుంజ రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన యారవ శ్రీనివాస్ మాట్లాడుతూ...కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెల్ఫేర్ బోర్డులో నిధులను కార్మికులకే ఖర్చు చేయాలన్నారు.కార్మికుల పెండింగ్ క్లైములను వెంటనే పరిష్కరించాలన్నారు. అడ్డాలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా కమిటీలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

## అబ్బుర పరిచిన "అకృతిలో వినాయకుని" విన్యాసాలు

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) సెప్టెంబర్ 02: వినాయకుని నవరాత్రులు వస్తే చాలు పిల్లల్లో, పెద్దల్లో ఎక్కడలేని ఆనందం భక్తి పారవశ్యంతో తన్మయత్వం చెందుతారు. బాల్కొండ ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను రగిలించే గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని బాల్కొండ మండల కేంద్రంలోని మదర్ తెరిసా, శ్రీ వెంకటేశ్వర హై స్కూల్ విద్యార్థులు వినాయకుని ఆకృతిలో కూర్చొని తమ విన్యా సాల ద్వారా ఆ గణనాథునికి తమ అనురాగాన్ని చాటు కున్నారు. బాల్కొండలోని మిత్ర యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న నవరాత్రులను పురస్కరించుకుని మదర్ తెరిసా, శ్రీ వెంకటేశ్వర హైస్కూల్ కరస్పాండెంట్ కె రామలక్ష్మి, సుబ్బారెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సందర్భాన్ని వైవిధ్యంగా తమ విన్యాసాలను అందించే మదర్ తెరిసా, శ్రీ వెంకటేశ్వర హైస్కూల్ విద్యార్థులను కరస్పాండెంట్ కే రామలక్ష్మి అభినందించారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ లు, సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి లు పాల్గొన్నారు.

## కల్లూరు లో వైస్సార్ 16వ వర్ధంతి వేడుకలు

కల్లూరు,ఆగస్టు02(విజన్ ఆంధ్ర) : దివంగతనేత మాజీ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి వేడుకలను అభిమానులు, కాంగ్రెస్ నాయకులు,ప్రజలు కల్లూరు మండలం లో ఘనంగా జరుపుకున్నారు. వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైఎస్ఆర్ చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. అనంతరం ప్రధాన సెంటర్ నందు అంబెద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అక్కడ ఏర్పాటు చేసిన బీసీలకు తెలంగాణ ప్రభుత్వం 42% స్థాయికి సంస్థ ఎన్నికల్లో ఇస్తున్న సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీసీ మహిళలు స్థానిక నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రులకి మరియు నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టారాగమయి దయానంద్ కి కృతజ్ఞతలు తెలియచేసి వారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, ఆళ్లకుంట నరసింహారావు, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, పెద్దబోయిన శ్రీనివాసరావు కెవిఆర్ చెన్నూరు,అర్జున్ రావు, రాజబోయిన శ్రీను,ధారా రంగా, శివ నాయక్,మోహన్, నోటి కృష్ణారెడ్డి, యనమల రుక్మిణి, లాయర్ రాము,ఉస్మాన్ , నరసింహారావు, బైర్లకాంతారావు,తురాబ్ అలీ, దామాలరాజు, అప్పిరెడ్డి జిల్లెల్ల కృష్ణారెడ్డి, పసుపులేటి శ్రీను, ఉబ్బనశ్రీను, దయ్యాల కిషోర్,జంగా నరసింహారావు, మాధవ్,ఉబ్బన రాంబాబు,మట్టా రామకృష్ణ, బొల్లం ఉపేందర్, కార్యకర్తలు, వైఎస్ అభిమానులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 8న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం..

## వేములవాడ మాతృశ్రీ హాస్పిటల్లో ఏర్పాట్లు సద్వినియోగం చేసుకోవాలని కోరిన ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ చీకోటి సంతోష్ కుమార్



వేములవాడ ఆర్ సి సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర) : సెప్టెంబర్ 8వ తేదీన వేములవాడ మాతృశ్రీ హాస్పిటల్లో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించనున్నారు. రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని సోమవారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆపరేషన్ చేయించుకోవాలనుకునే అర్హులైన వారు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు వెంట తీసుకురావాలి. రక్తపరీక్ష కోసం రూ.220 చెల్లించాల్సి ఉంటుంది. తినడానికి ఒక ప్లేట్, గ్లాస్, రెండు దుప్పట్లు వెంట తీసుకురావాలి. శిబిరంలో ఉచిత భోజన వసతి కల్పించబడుతుంది. ఆపరేషన్ చేయించుకునే వారిని వేములవాడ నుండి రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచిత బస్సులో తరలించి, ఆపరేషన్ అనంతరం తిరిగి వేములవాడకు తీసుకురావడం జరుగుతుంది. అలాగే ఉచితంగా మందులు, కంటి అద్దాలు కూడా అందించనున్నారు. ఈ శిబిరాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు డాక్టర్ సంతోష్ కుమార్ %-% 90003 02223, లయన్ బచ్చు వంశీకృష్ణ %-% 91776 81744, లయన్ డాక్టర్ కోయినేని ప్రవీణ్ %-% 97044 28009 లను సంప్రదించ వలసిందిగా వారు తెలిపారు.

# దివంగత సీఎం వైఎస్ఆర్ సేవలు మరువలేనివి



### -వలిగొండలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

యాదాద్రి సెప్టెంబర్ 02 వలిగొండ (విజన్ ఆంధ్ర) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎంగా దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విద్య, వైద్య, ప్రజా అభివృద్ధి, సంక్షేమా పథకాల సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య పలుసం సతీష్ చిలుగురి సత్తిరెడ్డి బిటిపాముల రవీంద్ర పాలకుర్ల వెంకటేశం నాయకులు బత్తిని లింగయ్య జక్క జంగారెడ్డి మామిడి నరేందర్ రెడ్డి కాసుల వెంకన్న కొండూరు సాయి కొండూరు భాస్కర్ పబ్బు సురేందర్ నరసింహా రాచమళ్ళ తిరుపతయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు



### ...సరికొప్పుల నాగేశ్వరరావు అధ్వర్యం లో ఘనంగా ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పుట్టిన రోజు వేడుకలు


నేరేడుచర్ల సెప్టెంబర్ 02 విజన్ ఆంధ్ర: హుజూర్ నగర్ నియోజక వర్గం నేరేడుచర్ల మున్సిపాలిటీ లోని ప్రధాన కూడలి వద్ద హుజూర్ నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు అధ్వర్యం లో పవన్ కళ్యాణ్ గారి జన్మ దిన వేడుకలు నిర్వహించడం జరిగింది, భారీ కేక్ కట్ చేశారు , కేక్ మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా సరికొప్పుల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికలలో 100 శాతం విజయం తో దేశం లోనే గొప్ప విజయాన్ని అందేలా వ్యూహం రచించి కూటమి విజయం లో ప్రముఖ పాత్ర వహించింది జనసేన పార్టీ అని తెలియ చేశారు రాబోయే రోజుల్లో కూడా జనసేన పార్టీ తెలంగాణలో కూడా బలమైన శక్తి గా ఎదిగేలా పవన్ కళ్యాణ్ ఆలోచన చేస్తున్నారు అని తెలియ చేశారు..ఈ జన్మదిన కార్య క్రమంలో వాసు నాయుడు,కొమ్మరాజు శ్రీను, నాగ చారి, సాయి చరణ్, అంజి, విజయ్,ఆనంద్,యూసుఫ్, మహేష్,ప్రతాప్, వంశీ మరియు జనసైనికులు తదీ తరులు పాల్గొన్నారు

# నిమజ్జనాల ఏర్పాట్లపై కమిషనర్ సమీక్ష

### -దుండిగల్ పరిధిలోని చెరువులను పర్యవేక్షించిన ఎన్.వెంకటేశ్వర్ నాయక్

- చెరువుల వద్ద భారీ క్రేన్ల ఏర్పాటు
- పార్కింగ్ ప్రదేశాల ప్రత్యేక కేటాయింపు
- రహదారి సౌకర్యాల మెరుగుదల
- పోలీసు భద్రతా చర్యల బలోపేతం
- తాగునీటి సదుపాయాల కల్పన

దుండిగల్, సెప్టెంబర్ 2: (విజన్ ఆంధ్ర) : గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా భక్తులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ నాయక్ ఆదేశించారు. ఈ క్రమంలో ఆయనతో పాటు దుండిగల్ పోలీస్ స్టేషన్ సిఐ పి. సతీష్, మున్సిపల్ ఇంజనీర్ బి. సురేందర్ నాయక్, వార్డ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది కలిసి వివిధ చెరువులను పర్యవేక్షించారు. ఈ మేరకు మంగళవారం దొమ్మర పోచంపల్లి లోని కుడికుంట చెరువు, బౌరంపేట్ లోని పెద్ద చెరువు, మల్లంపేటలోని కత్వ చెరువు, దుండిగల్ లోని పెద్ద చెరువు, గాగిలాపూర్ లోని కోతినారు చెరువు, శంభిపూర్ లోని సాకిన్ చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించి సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు భారీకేళ్ళు, క్రేన్లు, పార్కింగ్, రోడ్డ సదుపాయాలు, భద్రతా చర్యలు, పానీయ జల సదుపాయాలు వంటి అంశాలపై సమీక్ష జరిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా మరింత సౌకర్యాలు కల్పించాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా "ప్రజల భద్రతే ప్రధానం" అని కమిషనర్ స్పష్టం చేశారు. నిమజ్జనోత్సవాలను శాంతియుత వాతావరణంలో విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# ఆర్. టీ సి నిజామాబాద్ రీజియన్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం



బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) సెప్టెంబర్ 02:- ఆర్. టీ సి నిజామాబాద్ రీజియన్ బి. సి. ఉద్యోగుల సంక్షేమ సంఘం ఏర్పాటు అయిందని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్. టీ. సి ) కార్యదర్శి ఎస్. శ్రీనివాస్ రావు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్. టీ. సి )లో బి. సి. వర్గాల ఉద్యోగులకు ప్రమోషన్ లో అన్యాయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని బి. సి ఉద్యోగులకు న్యాయం చేయాలని ఈ సంగం ముఖ్య ఉద్దేశం అన్ని అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాదు రీజియన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

# గాదిగూడ బీఆర్ఎస్ నాయకులు నిరసన



గాదిగూడ, సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర):బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆసిఫాబాద్ శాసన సభ్యులు కోవ లక్ష్మి ఆదేశాల మేరకు మంగళవారం గాదిగూడ మండల కేంద్రంలోని కొమరం భీం చౌరస్తా వద్ద బీఆర్ ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ వైస్ ఎంపీపీ యోగేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ విష ప్రచారం మానేసుకొని నిజాలు ఒప్పుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మీద కావాలానే బుర్ద జల్లుతున్నారని మండిపడ్డారు. భారీ వరదలా పట్ల పేద ప్రజలకు ఈ ప్రభుత్వం ఎ మాత్రం భరోసా కల్పించడం లేదని ముఖ్యంగా రైతులకు యూరియా సరఫరా లో చేతులెత్తేసి మొండి వైఖరి వైవరిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ ప్రభుత్వం తీరుపై నిరసన నిరసన చేపట్టారు. నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆడ రాజు, నైతం భీంరావ్, పర్చకి హనుమంతరావు, మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి రూ.1,0116 లక్షల విరాళం- ధరావత్ మోహన్ నాయక్



కల్లూరు, సెప్టెంబర్02(విజన్ ఆంధ్ర) పురపాలక పరిధిలోని హనుమా తండాలో నూతనంగా నిర్మించనున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ ధరావత్ మోహన్ నాయక్ తమ వంతుగా రూ. 1,0116 విరాళం అందజేశారు. రాష్ట్ర మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి,సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆశీస్సులతో విరాళంను ఆలయ కమిటీ చైర్మన్ ధరావత్ రాందాస్ నాయక్, కమిటీ సభ్యులకు అందజేశారు . ఈ ఆలయ నిర్మాణంలో తమ వంతుగా హార్దిక చేయూత నిచ్చేందుకు మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయి దయానంద్ లు కూడా ముందుకు వచ్చి నందుకు హనుమా తండా భక్తులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు మోహన్ నాయక్ ను అభినందించారు.

## దోమకొండలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2( విజన్ఆంధ) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పాత బస్టాండ్ లో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి క్షేత్రస్థాయిలోని నిరుపేదలకు సైతం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహానేయుడు రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ , పట్టణాధ్యక్షుడు సీతారాం మధు, మాజీ సర్పంచ్ ఐరన్ నర్సయ్య, మాజీ విండో అధ్యక్షులు నర్సరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు శంకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కదిరి గోపాల్ రెడ్డి, శివరామందిరం ఆలయ అధ్యక్షులు కొండ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ తాటిపల్లి శ్రీకాంత్, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ షమ్మీ, కార్యదర్శి అబ్రబోయిన స్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆశ పోయిన శ్రీనివాస్, గొట్టుముక్కల పట్టణ అధ్యక్షులు ఆసానికి సంతోష్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రారంభించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

**10.55 ఎకరాలలో రూసా 2.0 నిధులతో రూ.12 కోట్లతో నూతన భవన నిర్మాణాలు**

**42,%శ్రీ%581చ.అడుగుల్లో గ్రౌండ్ం మొదటి ఫ్లోర్ కళాశాల సముదాయం**

**12244చ.అడుగుల్లో పురుషులు వసతి గృహం**

**11ల్యాబ్లు,1 లైబ్రరీ,10 క్లాస్ రూములు,1 కాన్ఫరెన్స్ హాల్,8 అధునాతన టాయిలెట్స్**



కడప, సెప్టెంబర్ 2: (విజన్ ఆంధ్ర) రాష్ట్ర విద్యా,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జిల్లా పర్యటన లో బాగంగా మంగళవారం మధ్యాహ్నం కమలాపురం నియోజవర్గం పెండ్లిమర్రి మండలం, చెర్లోపల్లి గ్రామ పంచాయితీ, పగడాలు పల్లె గ్రామం లో ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాల,పురుషులు వసతి గృహాలను ప్రారంభించారు.

2018-19 పెండ్లిమర్రి జూనియర్ కళాశాల లో క్లాసులు ప్రారంభం కాగా,2019 ఫిబ్రవరి 3 వ తేదీ న వర్చువల్ విధానంలో కేంద్ర ప్రభుత్వ రూసా2.0 నిధులతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు భవన నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. కళాశాల భవన నిర్మాణాలు 2024 సెప్టెంబర్ పూర్తయ్యాయి. 2023- 24 సం లో బీకాం గ్రూపు మాత్రమే ఏర్పాటు కాగా 2024- 25 సం.నికి బి.ఏ, బీకాం,బీఎస్సీ లలో 5 గ్రూపు లలో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అన్ని గ్రూపులు కలిపి 88 మంది విద్యార్థులు, 11 మంది అధ్యాపకులు ఉన్నారు. 2025- 26 సం సంబంధించి అడ్మిషన్లు జరుగుతున్నాయి. దేశ వ్యాప్తంగా 65 ఆదర్శ డిగ్రీ కళాశాలలు వుండగా రాష్ట్రంలో మూడు ఉన్నాయి అందులో అరకు, కామవరపు కోట కాగా జిల్లాలో పెండ్లిమర్రి లో నూతన భవనాన్ని ప్రారంభించారు. తొలుత మంత్రి నారా లోకేష్ డిగ్రీ కళాశాల పురుషుల వసతి గృహాన్ని ప్రారంభించిన అనంతరం ఆదర్శ డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని ప్రారంభించి శిలాఫలకాన్ని,ఆవిష్కరించారుయోగి వేమన యూనివర్సిటీకి సంబంధించి డిగ్రీ కళాశాల లోపల పీ ఎం ఉష(ఉ చ్చతర్ శిక్ష అభియాన్)రూసా2.0 కింద రూ.20 కోట్ల నిధులతో ఆడిటోరియం, నూతన పరిపాలన భవనానికి శంకు స్థాపన చేశారు.

కళాశాల వివరాలు

10.55 ఎకరాలలో రూసా 2.0 నిధులతో రూ.12 కోట్లతో నూతన భవన నిర్మాణాలు

42,581చ.అడుగుల్లో గ్రౌండ్ం మొదటి ఫ్లోర్ కళాశాల సముదాయం,12244చ.అడుగుల్లో పురుషులు వసతి గృహం,11ల్యాబ్లు,1 లైబ్రరీ,10 క్లాస్ రూములు,1 కాన్ఫరెన్స్ హాల్,8 అధునాతన టాయిలెట్స్ మంత్రి వెంట రాష్ట్ర చేనేత,జౌళి శాఖామంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత,ఎమ్మెల్సి రాంగోపాల్ రెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి,శాప్ చైర్మన్ రవినాయుడు,నాయకులు భూపేష్ రెడ్డి,లింగా రెడ్డి,తదితరులు ఉన్నారు.

అధికారులు హయ్యర్ ఎడ్యుకేషన్ ఆర్జేడీ నాగలింగా రెడ్డి,ప్రిన్సిపల్ చంద్ర శేఖర్,మెప్మా పిడి కిరణ్ కుమార్, ఏపీ ఎడ్యుకేషన్ %డ% వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఈఈ ఏం రమణయ్య, వై వి యు విసి అల్లం శ్రీనివాస్ రావు, ప్రొఫెసర్ డా. తుమ్మల చంద్ర శేఖర్,రిజిస్టర్ పద్మ,ప్రిన్సిపల్ శ్రీనివాస్,కాలేజ్ అధ్యాపకులు,తదితరులు కార్పొరేషన్ పాల్గొన్నారు.

## కొత్త అంబ్యులెన్స్ ను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మరియు చిత్తూరు ఎం ఎల్ ఏ




చిత్తూరు, సెప్టెంబర్ 02 ( విజన్ ఆంధ్ర) :జిల్లాలో పాత అంబ్యులెన్స్ ల స్థానం లో కొత్త అంబ్యులెన్స్ లు తీసుకువచ్చి ప్రజలకు అత్యవసర సేవలు అందించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.

మంగళవారం జిల్లా సచివాలయం ప్రాంగణం లో కొత్త అంబ్యులెన్స్ ను జిల్లా కలెక్టర్ మరియు చిత్తూరు ఎం ఎల్ ఏ గురజాల జగన్ మోహన్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రధాన ఆసుపత్రి కి సంబంధించి పాత బడిన అంబ్యులెన్స్ ల స్థానంలో కొత్త అంబ్యులెన్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఐఓసిఎల్ ద్వారా కార్పొరేట్ సోషల్ రెస్పాంసబిలిటీ కింద త్వరలో మరొక అంబ్యులెన్స్ రానున్నదని, దీనితో అంబ్యులెన్స్ ల సంఖ్య 3కు పెరుగుతుందన్నారు. అత్యవసర వైద్య చికిత్స మరియు రెఫరల్ ల కొరకు వేలూర్, తిరుపతి లోని ఆసుపత్రులకు రోగులను సరియైన సమయంలో తీసుకువెళ్లాడానికి అంబ్యులెన్స్ లు ఉపయోగకరం గా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవ కో ఆర్డినేటర్ డా. సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రత్నం జన్మదిన వేడుకలకు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరు

**- రక్తదాన శిబిరం, పుస్తకాల పంపిణీ చేసిన నాయకులు, అభిమానులు**

చేవెళ్ళ,సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర) : మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం జన్మదినం నియోజకవర్గం మొయినాబాద్లోని ఆయన నివాసంలో విశిష్టంగా జరిగింది. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేకంగా హాజరై రత్నం శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు పలువురు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని రత్నం తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. శాలువాలు, బొకేలు, పూలదండలు కాకుండా పుస్తకాలు, పెన్నులు తీసుకురావాలని రత్నం సూచించడం విశేషం. జన్మదినోత్సవంలో భాగంగా రక్తదాన శిబిరం కూడా ఏర్పాటు చేయగా పలువురు యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈరోజు అందిన పుస్తకాలను నిరుపేద విద్యార్థులకు పంచడం ద్వారా విద్య పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధి ప్రతిబింబించింది. ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండే రత్నం వినూత్న ఆలోచన అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి మహోన్నతమైన ఆలోచనలు సమాజానికి ఆదర్శమని హాజరైన వారు అభినందించారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, జంగారెడ్డి, ప్రతాప్, రెడ్డి, గుండన్నగారి వెంకట్ రెడ్డి, డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, కాసుల నాగరాజ్ గౌడ్, అత్తెల్లి మధు సుదన్ రెడ్డి, అనంత్ రెడ్డి, జయశంకర్ గౌడ్, ఇంద్రసేనారెడ్డి, అగ్రపల్లి అశోక్, కృష్ణమోహన్, పత్తి సత్యనారాయణ, వడ్డేగని వెంకటేష్ పాగ, శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శాస్త్రి ముదిరాజ్ ఆదర్శ సంగం 60వ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 విజన్ ఆంధ్ర : కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని నరసమ్మ గిర్ని సమీపంలో నిర్మించిన మండపంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. 60 ఏళ్ల నుండి అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు వినాయకునికి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ అన్న ప్రసాదం స్వీకరించారు.



## రైతులకు సరిపడా యూరియాను అందించాలి

**కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి**

**సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**

**ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) నాయకుల రాస్తారోకో**

రాష్ట్రంలో ఉన్న బీజేపీ, ఎంపీలు, ఎమ్మెల్యేలు రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం బీజేపీ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. జిల్లా అధికార యంత్రాంగం సైతం రైతులకు సరిపడా యూరియా నిల్వలపై ఎప్పటికప్పుడు సమీక్షించి సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. సాగుకు సరిపడా యూరియాను రైతులకు అందిస్తే రోడ్ల పైకి ఎందుకు వస్తారని ప్రశ్నించారు. వర్షాకాల ప్రారంభంలోనే వ్యవసాయ శాఖ అధికారులు విస్తీర్ణంపై అంచనా వేసి ప్రభుత్వానికి పంపారా? పంపిన ప్రతిపాదనలకు అనుగుణంగా ప్రభుత్వం యూరియాను జిల్లాకు కేటాయించిందా? ప్రభుత్వం యూరియాను జిల్లాకు సరిపడినంత పంపించినా జిల్లా అధికార యంత్రాంగం రైతులకు పంపిణీ చేయడంలో విఫలమయిందా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుబ్బాక రాంచందర్ మాట్లాడుతూ....

యూరియాను వారం రోజుల్లో రాష్ట్రానికి పంపిస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్టుగా రాష్ట్రమంత్రులు చెబుతున్నారన్నారు. పంటకు అనువైన సమయంలో మందులు వేయకుండా సమయం దాటాక యూరియా వస్తే రైతులకు ఏమి ఉపయోగం ఉంటుందని అన్నారు. యూరియాను పీఏసీఎస్ ల ద్వారా కాకుండా ప్రయివేట్ దుకాణాల ద్వారా అమ్మకాలు జరుపుతున్నారని, గోదాములలో యూరియా ఉన్నప్పటికీ కృత్రిమ కొరత సృష్టించి రైతులను దోపిడీ చేసే విధానాలకు పాల్పడుతున్నారని అయన విమర్శించారు. పూర్తిస్థాయిలో యూరియా అందే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సామెలు, చంద్రమోహన్, డి.జగదీష్, నర్సింహా, జి.కవిత, జిల్లా కమిటీ సభ్యులు సి.శోభన్, పి.అంజయ్య, రావుల జంగయ్య, జె.రుద్రకుమార్, సి.హెచ్.బుగ్గరాములు,కీసరి నర్సిరెడ్డి, కె. సుమలత, డి.కిషన్, పి. జగన్, నాయకులు సి. హెచ్.ఏల్లేష్, ప్రకాష్ కరత్, శంకర్, టి. నర్సింహా, ఎస్.రాజు, జి.గణేష్, ఎ. శేఖర్, అల్లి దేవేందర్, సి.హెచ్.వెంకన్న, వీరన్న, యాదగిరి, ఎన్. పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్ఆర్




## వారి సేవలు ఎన్నటికీ మరువలేనివి - బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02, (విజన్ ఆంధ్ర) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహానేత వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆనాడు ఆయన చేసిన సేవలను కొనియాడుతూ నినాదాలు చేసారు. అనంతరం బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చి, పేదవాడి జీవితానికి భరోసా ఇచ్చి తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని సంతకం చేసిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. ఆయన పాలనలో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ సరఫరా, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, ఇందిరమ్మ గృహాలు వంటి పథకాలు ఆనాడు సమాజంలో సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ఒక బలమైన పునాది వేశాయని గుర్తుచేశారు. రైతు కోసం, పేదల కోసం, విద్యార్థుల కోసం జీవితాన్ని అంకితం చేసిన నాయకుడన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు ఉచిత వైద్య సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా అనేక మంది నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ పథకాలు ఆయన ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు, సామాజిక న్యాయం పట్ల ఆయన దృష్టికి నిదర్శనమన్నారు. ఆయన ఆశయాలను నెరవేర్చడానికి మనం అందరం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ అల్ల గోవర్దన్ రెడ్డి, ఎన్ఎస్ యు ఐ మండల అధ్యక్షులు మర్సకోళ్ల గౌతం, అలీమ్, సమీ ఉల్లా ఖాన్, అఫ్సర్, మోర్తుజా, వసీం, రెండ్ల రాజన్న, దేవాజీ, రహీమ్, అజీజ్, సంతెన్న, ప్రశాంత్, అక్షయ్, దినేష్, ప్రేమ్, దినేష్, అఫ్జర్ ఖాన్, అజీమ్ ఖాన్, రాకేష్, తరుణ్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత వైఎస్ ఆర్ చేసిన సేవలు చిరస్మరణీయం : కాంగ్రెస్




మల్కాజిగిరి, సెప్టెంబర్ 2,(విజన్ ఆంధ్ర): తెలుగు ఉమ్మడి రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని నేరేడ్ మెట్ 136 డివిజన్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం దివంగత వైఎస్సార్వర్ధంతి సంద ర్భంగా నేరేడ్ మెట్ చౌరస్తాలో ఆ మహా నేత చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ అందజేసిన సేవలను వారు కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా వైఎస్సార్ తన హయంలో అమలు చేసిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్ మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ తదితర సంక్షేమ పథకాలను వారు గుర్తు చేశారు. అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిన వైఎస్సార్ నేటికీ రాష్ట్ర ప్రజల హృద యాలలో పదిలంగా ఉన్నార ని కాంగ్రెస్ నాయకులు తెలి పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎస్ ఆర్ ప్రసాద్, ఇందిరా చంద్రశేఖర్, పి.చంద్ర శేఖర్, పీసీసీ డెలిగేట్ ఆర్. చంద్రశేఖర్, కుట్టి శ్రీను, జీవన రెడ్డి, మహిళా అధ్యక్షు రాలు ప్రభ, సంతోష్, నర్సింగ రావు,చెన్నారెడ్డి, అధ్యక్షులు రాజలిం గం, వర్కింగ్ ప్రెసిడెం ట్ యాది, వైస్ ప్రెసిడెంట్ ప్రేంకుమార్, మోహన్, మహేష్, జనరల్ సెక్రటరీ ప్రవీణ్ జాన్సన్, రాజు, రఘు ,పాషా, శంకర్, రాజేష్, దేవేందర్, అజయ్, కృష్ణ,డానియల్, చార్లీ, సప్తగిరికాలనీ కృష్ణ, మనోజ్, మహిళా నాయకు రాలు సుధానాయుడు, సుధా, కోటేశ్వరి, విజయ లక్ష్మి, శ్రీలత, కవిత తదితరులు పాల్గొన్నారు

# పత్రికా జర్నలిస్టులను శాలువాతో సత్కరించిన కొల్లాపూర్ గంగాభవాని గణపతి కమిటీ సభ్యులు

**భక్తి భావంతో పాటు ప్రజా నాయకులుగా రాణించాలి**

**ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలి**

**టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ, కొల్లాపూర్ పత్రిక జర్నలిస్టులు**



కొల్లాపూర్ సెప్టెంబర్ 2 : (విజన్ ఆంధ్ర) : సాంప్రదాయబద్ధంగా గణేష్ చతుర్థి ఉత్సవాలను నిర్వహిస్తున్న కొల్లాపూర్ గంగా భవాని అసోసియేషన్ 30వ వార్షికోత్సవాన్ని కొనసాగించడం ప్రశంసనీయం. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో గంగా భవాని యూత్ అసోసియేషన్ గణేష్ 30వ వార్షికోత్సవం సందర్భంగా వాళ్ల ఆహ్వానం మేరకు టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ, జిల్లా అధ్యక్షులు ఎస్, రామచంద్రయ్య ,తాలూకా అధ్యక్షులు జలకం మద్దిలేటి ,కార్యదర్శి బచ్చల కూర కుర్మయ్య, ఉపాధ్యక్షులు ఎస్పీ మల్లికార్జున సాగర్, కారంగి గోవిందు, స్వాములు, సిపి నాయుడు, రమణ, శివ, కేశవులు, భాను ప్రకాష్ మల్లేష్ తరుణ్ సురేందర్ రాము సీనియర్ రిపోర్టర్ గద్దె వెంకట రాములు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కొల్లాపూర్ గంగా భవాని కమిటీ సభ్యులు ఉరి హరికృష్ణ తోపాటు సభ్యులు కలిసి టిడబ్ల్యూజేఎఫ్ నాయకులకు పత్రిక జర్నలిస్టులను గౌరవంగా విఘ్నేశ్వరుడి ముందు శాలువాలతో సత్కరించారు.

అనంతరం ఈ సందర్భంగా టిడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ జిల్లా తాలూకా నాయకులు విలేకరులు మాట్లాడుతూ, గంగాభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణేష్ ఉత్సవాలు నేటికీ 30 వ గణేష్ చతుర్థి నవరాత్రి ఉత్సవాలు అని నేడు కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో గంగాభవాని గణేష్ ఉత్సవాలు వైభవంగా ఏడు రోజులుగా తెలుగు వీధి కాలనీవాసులతోపాటు పట్టణంలోని ప్రజలకు మహిళలకు భక్తి భావం పెంపొందిస్తూ పలు సూచనలతో చైతన్యం కల్పిస్తూ వస్తున్నారు అని, గణేశుని మండపం లో సత్యనారాయణ వ్రతాలు పట్టణ ప్రజలకు నిత్య అన్నదాన ప్రసాదాలు రంగవల్లికలతో పాటు దీపోత్సవాలు మహిళల చేత చేపట్టిస్తూ చేస్తుండడాన్ని వాళ్ల గంగాభవాని కమిటీ సభ్యులను ప్రశంసించారు. అలాగే గంగాభవాని యూత్ అసోసియేషన్ వాళ్ల పట్టణంలోని యువతను ఉద్యోగ ఉపాధి అవకాశాలలో చైతన్యం కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఉత్సాహవంతులైన వారిని ప్రజా ప్రయోజనాల కోసం ప్రజా నాయకులుగా రాణించాలన్నారు.

మన సంస్కృతి సాంప్రదాయాలను మహిళలకు ప్రజలకు ప్రతిబింబించేలా యూత్ అసోసియేషన్ సభ్యులు ఎన్నో ప్రయాసలతో కూడుకున్న ఆర్థికపరమైన సమస్యలను అధిగమిస్తూ తమ శక్తిని యుక్తిని కూడగట్టుకుని చందాలు వసూలు చేసి పదిమందికి కడుపు నిండా అన్నం పెడుతూ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని అన్నారు. గంగాభవాని కమిటీ సభ్యులు చేపడుతున్న మంచి కార్యక్రమాలకు మా వంతుగా గంగాభవాని కమిటీకి అన్నివేళలా మేము అండగా ఉంటామని కొల్లాపూర్ పత్రిక జర్నలిస్టులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగాభవాని యూత్ అసోసియేషన్ సభ్యులు గాజుల ఆంజనేయులు ,పిట్టల ఖాదర్, జింకల శివ, రమణ ,ముని రవి విశ్వనాథ్ పిట్టల రమేష్ పిట్టల సురేష్ ప్రకాష్ పిట్టల శివ విశాల్ అంజనేయులు కమిటీ సభ్యులు పత్రికా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# భక్తి మార్గంతోనే శాంతి, సౌర భ్రాతృత్వం

## మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు

మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 02,(విజన్ ఆంధ్ర) : భక్తి మార్గం తోనే సమాజం లో శాంతి,సౌభ్రాతృత్వం నెలకొంటుందని మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లో ని వంద ఫీట్ల రోడ్డు లో గల అంజనీ పుత్ర సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన గణ నాథునికి మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 3 వేల మందికి అన్నదాన కార్యక్రమం స్వయంగా వడ్డించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సమాజం లో ప్రతీ ఒక్కరూ భక్తి మార్గం లో పయనించి సమాజంలో మార్పు తీసుకు రావాలన్నారు. అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి నీ అభినందించారు. అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ సమాజ సేవ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, డైరెక్టర్ లు, సంస్థ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు ఆఫీసులో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02, (విజన్ ఆంధ్ర) వైఎస్ఆర్ సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుడిపల్లె నగేష్ అన్నారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు ఆఫీసు లో వైఎస్ఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన పార్టీ శ్రేణులు వైఎస్ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఆయన సేవలను స్మరించుకున్నారు. వైఎస్ఆర్ ప్రజల కోసం చేసిన త్యాగాలు, సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికీ ప్రజల జీవితాల్లో అనుసంధానమై ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.వైఎస్ఆర్ పాలన సామాన్యుడికి ఒక ఆశగా నిలిచిందన్నారు. ఆరోగ్యశ్రీ నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ వరకు ఎన్నో పథకాల ద్వారా లక్షలాది మందికి లబ్ది చేకూర్చారన్నారు. ఆదిలాబాద్ లో రిమ్స్, మత్తడివాగు లాంటి ప్రాజెక్టు లు ఆయన పుణ్యమే అన్నారు. వైఎస్ఆర్ ఆశయాలే తమకు మార్గదర్శకమని వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దిగంబర్ రావు పాటిల్, గిమ్మ సంతోష్, సుధాకర్ గౌడ్,రఫీక్, రాంరెడ్డి, అజయ్, సాహెబ్ రావు, లింగన్న,ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

# సార్వజనిక్ గణేష్ వద్ద ఎస్పీ పూజలు

**-ఎస్పీని సన్మానించిన ఉత్సవ కమిటీ సభ్యులు**

ముధోల్: ఆగస్టు 2 (విజన్ ఆంధ్ర )మండల కేంద్రమైన ముధోల్ లోని రామ మందిర్‌లో ప్రతిష్టించిన సార్వజనిక్ గణేష్ వద్ద ఎస్పి జానకి షర్మిల మంగళవారం పూజలను నిర్వహించి హారతి కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు రోళ్ల రమేష్ ఆధ్వర్యంలో ఎస్పీని ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శోభయాత్ర ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునేలాచూడాలన్నారు.గణేష్ నిమజ్జన ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఉత్సవ కమిటీసభ్యులకు తెలియజేశారు. అనంతరం ఏ ఎస్పీ అవినాష్ కుమార్,సీఐ మల్లేష్, ఎస్సై పెర్సిస్ లను ఉత్సవ కమిటీ సభ్యు లు సన్మా నించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ గౌరవ అధ్యక్షులు ధర్మపురి సుదర్శన్, అధ్యక్షులు రోళ్ల రమేష్, ఉపాధ్యక్షులు తాటివార్ రమేష్, జీవన్,బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు విట్టల్,కోశాధికారి వెంకటేష్, నాయకులు మోహన్ యాదవ్ ,కిషన్ పటేల్ ,పతంగి కిషన్ ,లవన్ తోపాటు పాల్గొన్నారు.





## జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ఘనంగా పుట్టినరోజు వేడుకలు

ఐరాల, సెప్టెంబర్ 02 ( విజన్ ఆంధ్ర) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం లో జిల్లా ప్రధాన కార్యదర్శి తులసి ప్రసాద్, నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కొత్తపల్లి శివప్రసాద్ అధ్యక్షతన ఘనంగా జరిగింది.
ఉదయం 8 గంటలకు భారీగా బాణసంచా పేల్చి కేక్ తో సంబరాలు జరిపి పుట్టినరోజు వేడుకలు ప్రారంభించారు. సుమారుగా 300 మందికి ఉదయం టిఫిన్ అందుబాటులో ఉంచి ప్రజలకు అందించారు. అనంతరం ఐరాల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను పరామర్శించి వారికి పళ్ళు, బ్రెడ్ పంచిపెట్టి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందితో పుట్టినరోజు వేడుకలు జరిపి వారికి అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పురుషోత్తం, రాజశేఖర్ ఏ శివ, బాలసుబ్రమణ్యం ప్రధాన కార్యదర్శులు తులసి బాబు, రోహిత్ కార్యదర్శులు రెడ్డప్ప, భాను ప్రకాష్, కాణిపాకం హరి, కిరణ్, విశ్వతేజ మరియు యువనాయకులు గిరిబాబు, మోహన్ రాజ్, తేజ, లోకేశ్వర్, అమర్, ప్రకాష్, ప్రదీప్, కిషోర్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు లేక కుంటుపడ్డ అభివృద్ధి

### -ఎమ్మెల్యే పాయల్ సమక్షంలో బీఆర్ఎస్ నుండి బీజేపీలో చేరికలు

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02,( విజన్ ఆంధ్ర) : గత రెండేళ్లుగా పంచాయతీ ఎన్నికలు లేక నిధులు రాక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా సాత్నాల మండలంలో మంగళవారం జరిగిన పార్టీ చేరికల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంగి గ్రామ మాజీ ఎంపీటీసీ, మాజీ ఉప సర్పంచ్ తో పాటు పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ నుండి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో నిండు మనసుతో బీజేపీ పార్టీని ఆదరించిన ప్రజలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు
సాంగ్వి సైదపూర్ ఎంపీటీసీ సాంగ్వి. కిస్టు . సైదపూర్ ఉపసర్పంచ్. వేలాది కిస్టు. సైదపూర్ పటేల్. దేవరావు. ప్రకాష్ కుమ్రా బీంరావ్ బిఆర్ఎస్ పార్టీ కి చెందిన వారు ఎమ్మెల్యే పాయల్ శంకర్ సమక్షంలో బీజేపీ లో చేరడం జరిగింది. నాయకులు అస్తక్ సుభాష్. పోతారాజు రమేష్. సురేష్ .సురేష్. రాము. రోహిదాస్. తారు. దినేష్ మండల నాయకులు పాల్గొన్నారు

## భక్తితో పాటు విద్యపై కూడా శ్రద్ధ వహించాలి....



**పరుపుల పల్లె వినాయకుని దర్శనం...**

**యువతకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**

**మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్...**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02, (విజన్ ఆంధ్ర) వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా సోనాల మండలంలోని పరుపులపల్లె గ్రామంలోని వినాయకుని దర్శించుకోవడం జరిగింది మాజీ ఎంపీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ... గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో 15 లక్షలతో రోడ్డు, ఐమాక్స్ లేట్ ఏర్పాటు, గ్రామస్తుల కోరిక మేరకు దీపావళి కానుకగా సౌండ్ బాక్సులు అందిస్తానన్నారు యువతకు యువతి, యువకులకు చదువుపై శ్రద్ధ వహించాలని చదువే ఆయుధమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ భీంరావు పాటిల్, యువ నాయకులు ఆసిఫ్ , జాదవ్ కృష్ణ,తుల. హరీష్, ప్రదీప్ నాయక్, రాథోడ్ విక్రమ్, పరుపులపల్లె గ్రామ పటేల్, మహిళల యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

**వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రజా జీవితాల్లో అమూల్యమైన మార్పులు తీసుకొచ్చాయి - ఆడే గజేందర్**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 02, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రజా జీవితాల్లో అమూల్యమైన మార్పులు తీసుకొచ్చాయని ఆడే గజేందర్ పేర్కొన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజు రీంబర్స్మెంట్ ఇలా ఎన్నో పథకాలతో, బడి ఈడు పిల్లల నుండి పండు ముసలివారి వరకు సంక్షేమ సారధిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడు ఆ దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి ని, వారి భౌతికంగా మనకు దూరం ఉన్నా, వారి పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరి చిరునవ్వులో ఎప్పటికి కలకాలం నిలిచి ఉంటారని కొనియాడారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి,బోథ్ మాజీ ఎంపీటీసీ కుర్మా మహేందర్,ఇచ్చోడ మాజీ ఎంపీటీసీ జాహిద్,సీనియర్ నాయకులు



బొజ్జా సాయన్న, ఆసిఫ్ ఖాన్, మురళి గౌడ్, రమేష్, భీమరాజ్ గౌడ్, యండి సద్దాం, మౌలానా, కేవల్, శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగులా పెండింగ్‌లో 5 నెలల వేతనాలు,కంటిన్యూషన్ ఇవ్వాలని కోరుతూ..104 ఉద్యోగుల ధర్నా


ఆదిలాబాద్ జిల్లా. ప్రతినిధి,సెప్టెంబర్ 02 ,( విజన్ ఆంధ్ర) : 104 ఉద్యోగుల గత 17 సం వైద్య సేవలు అందిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రస్తుతం 104 ఉద్యోగులను వివిధ పి. హెచ్.సి. , యూపీహెచ్సి , రిమ్స్, టి. హబ్, టి.బి. ఆఫీస్ లో ఉద్యోగులను అడ్జెస్ట్మెంట్ చేసారు. 2025 (ఏప్రిల్ నుండి ఆగష్టు)104 ఉద్యోగుల 5నెలాల వేతనాల రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ రిలీజ్ చేయలేదు, కంటిన్యూషన్ ఇవ్వకుండా ఉద్యోగులను వెట్టి సాకిరీ చేపించుకుంటున్నారు.
5 నెలల వేతనాలకోసం అనేక సార్ల రాష్ట్ర ప్రభుత్వం కి ఉన్నంత స్థాయి అధికారులను కలిసి విన్నవించిన సమస్యల పరిష్కారం కాకపోవటం తప్పని సారి పరిస్థితి లో 104 ఉద్యోగులు అందరం ఆందోళన బాట చేస్తూ మంగళ వారం జిల్లా కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. పరోక్షంగా 104 ఉద్యోగుల ఆందోళనకు ఈ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులె కారణం వర్షం కాలం సీజనల్ వ్యాధులు ప్రాబల్యస్తున్న సందర్బంగా 104 ఉద్యోగులు పనిచేస్తున్న దగ్గర వైద్య సేవలు నిలిచిపోయినవి. వెంటనే జిల్లా అధికారులు స్పందించి 104 ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న 5నెలల వేతనాలు




చెల్లించాలని కోరుతూ,వేతనాలు చెల్లించే వరకు 104 ఉద్యోగుల ఆందోళన కొనసాగుతుంది.
తెలంగాణ యూనైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ( సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శినవీన్ కుమార్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో 104 ఉద్యోగుల సంఘము జిల్లా అధ్యక్షులు మామిడి వెంకన్న,
104 ఉద్యోగులు సురేందర్, ప్రశాంత్, నాగనాథ్, సుభాష్, వీర కేశవ్,, పద్మ, సంధ్య ఇక్బాల్, ఇబ్రహీం మొదలైన వారు పాల్గొన్నారు.

## ఇనోర్బిట్ మాల్ సైబరాబాద్ లో క్రాస్వర్డ్ బుకథాన్, ఓనమ్ వేడుకలు

హైదరాబాద్, సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర) : ఇనోర్బిట్ మాల్ సైబరాబాద్ ఈ సీజన్‌లో వరుస శక్తివంతమైన సంఘటనలు, అనుభవాలతో దుకాణదారులను, కుటుంబాలను ఆహ్లాదపరచడానికి సిద్ధంగా ఉందని ఆ మాల్ ప్రతినిధి మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. మాల్, క్రాస్వర్డ్ సహకారంతో సెప్టెంబర్ 7 వరకు క్రాస్వర్డ్ బుకథాన్‌ను హోస్ట్ చేస్తోందన్నారు. విస్తృత శ్రేణి శైలులు, ఉత్తేజకరమైన డిస్కౌంట్లలో లక్షలకు పైగా శీర్షికలతో, ఇది అన్ని వయసుల పుస్తక ప్రియులకు అందుబాటులో ఉంటుందని అన్నారు. పండుగ ఉల్లాసానికి జోడించి, ఇనోర్బిట్ సైబరాబాద్ సెప్టెంబర్ 6, 7 తేదీలలో ఓనమ్‌ను ప్రత్యక్ష సాంస్కృతిక ప్రదర్శనలు, సాంప్రదాయ ప్రదర్శనల శ్రేణితో కేరళ యొక్క హార్వెస్ట్ ఫెస్టివల్ ను నిర్వహించనున్నట్లు చెప్పారు. సందర్శకులు చెండా మెలమ్ యొక్క రిథమిక్ బీట్స్, మోహినియట్టం యొక్క మనోహరమైన కదలికలు, కథకలి యొక్క గొప్పతనాన్ని, ఓంమ్ యొక్క సాంస్కృతిక గొప్పతనాన్ని అతిథులను ముంచెత్తుతున్న మనోహరమైన సంగీతం, పండుగ




అలంకరణతో పాటు ఆనందించవచ్చని అన్నారు.
సమకాలీన రూపకల్పనతో కలకాలం హస్తకళను మిళితం చేసే సున్నితమైన చక్కటి ఆభరణాల సేకరణలను అందించే ప్రీమియం డైమండ్ బ్రాండ్ ఆకేరా రాకతో మాల్ తన సమర్పణలను విస్తరిస్తూనే ఉందన్నారు. సందర్శకుల కోసం షాపింగ్, జీవనశైలి అనుభవాన్ని మరింత పెంచుతుందని, ఈ ఉత్తేజకరమైన సంఘటనలు, స్టోర్ లాంచ్‌లతో, ఇనోర్బిట్ సైబర్‌బాద్ షాపింగ్, వినోదం, వేడుకల కోసం వన్ స్టాప్ గమ్యస్థానంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## అక్రమ అరెస్టులకు భయపడే వాళ్ళం కాదు

**రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపితే అరెస్టు చేస్తారా..?**

**మా హక్కును కాలరాయడానికి పోలీసులు ఎవరు...??**

**బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02, (విజన్ ఆంధ్ర) కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాలను ఎండగడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన తెలుపుతున్న తరుణంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గు చేటని బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. పోలీసు మిత్రులారా మీ డ్యూటీ మీరు సక్రమంగా చేయండి రాజకీయ నాయకుల ఒత్తిడికి లోబడి మా హక్కులను కాలరాస్తే ఖబడ్దార్ రానున్నది మా ప్రభుత్వం పింక్ బుక్ లో మీ పేర్లు ఎక్కితే బాగోదు.. అద్భుతమైన కాళేశ్వరం లక్షల ఎకరాలకు నీరు అందిస్తే దాన్ని కడుపు మంటగా ఎత్తుకొని కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు దుష్ప్రచారాలకు వత్తాసు పలకకండి రైతులకు న్యాయం జరిగేలా సహకరించండి.

# హాస్టల్ గదుల విద్యుత్తు మీటర్లను తీసేసిన ఓనర్...




జహీరాబాద్ ఆగస్టు 01 (విజన్‌ఆంధ్ర) : శుక్రవారం రోజున పటాన్చెరు మరియు జహీరాబాద్ పట్టణంలో ఎలాంటి గుర్తింపు లేకుండా జూనియర్ మరియు డిగ్రీ కళాశాలను ఒకే బిల్డింగ్లో నడిపిస్తూ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ అడ్మిషన్ల వేలకు వేలుగా ఫీజులు కట్టించుకుని విద్యార్థులను అడ్మిషన్ చేసుకుంటున్నారు అయినా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డిఐఈఓ గోవిందరావు చూసి చూడనట్లు వ్యవహరించడం సరైనది తీరు కాదు అని విద్యార్థుల జీవితాలను బాగు చేయాలని శుక్రవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా డి.ఆర్.ఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం పీ.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ మాట్లాడుతూ... పటాన్చెరు మరియు జహీరాబాద్ పట్టణంలో గుర్తింపు లేకుండా ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా మిక్స్ ఆకుపేషన్ పర్మిషన్ ఫైర్ సేఫ్టీ పాటించకుండా డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాలలో రెండు ఒకే దగ్గర పక్కపక్కనే క్లాస్ రూమ్ లో రన్ చేస్తున్నారు అని వారికి ఎలాంటి గుర్తింపు లేకుండా మాకు ప్రభుత్వం నుండి మా కళాశాలకు గుర్తింపు ఉంది అని విద్యార్థులు కి మాయ మాటలు చెప్పి అడ్మిషన్ తీసుకున్నారు. ప్రభుత్వ నుండి ఇప్పటివరకు జాగృతి మరియు మంజీరా జూనియర్ కళాశాలకు ఎలాంటి అనుమతులు రాలేదు కానీ విచ్చలవిడిగా అడ్మిషన్ తీసుకున్నారు వారికి ప్రభుత్వం నుండి అనుమతి రాకపోతే పరీక్షలు రాసే అవకాశం రాదు విద్యార్థులు విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉంది కనుక విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఇలా గుర్తింపు లేకుండా రన్ చేస్తున్న యజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గతంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డిఐఈఓ గోవిందరావు గారికి వినత పత్రం ఇచ్చిన ఫలితం లేకుండా పోయింది విద్యార్థుల జీవితాలు లేక లేకుండా పోయింది ఒక బాధ్యతగల అధికారి అయ్యుండి విద్యార్థుల జీవితాలతో ఇలా నిమ్మ కునేర్పినట్లు వ్యవహరించడం సరైన తీరు కాదు అని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సన్నిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీకాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు లేక ఇబ్బందులు పాలైన పీజీ హాస్టల్ విద్యార్థులు, ఉద్యోగులు...




కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 02: కూకట్ పల్లి లోని బాలాజీ నగర్ డివిజన్లో గల ఓ పీజీ హాస్టల్ లో 40 మంది విద్యార్థులు ఉద్యోగులు ఉండగానే హాస్టల్ యజమాని విద్యుత్ మీటర్లను తొలగించి హాస్టల్ లో ఉంటున్న వారిని ఇబ్బందులకు గురిచేశాడు. హాస్టల్ యజమాని హాస్టల్ వార్డెన్ కు మధ్య జరిగిన వివాదంలో పీజీ హాస్టల్లో ఉంటున్న 40 మంది యువకులు విద్యుత్ లేక నీళ్లు లేక భోజనం లేక రోడ్డుపైన పడ్డారు. దీంతో మంగళవారం హాస్టల్ ముందు యువకులు ఆందోళనకు దిగారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్లోని ఫ్లాట్ నెంబర్ 15-21-6 లో ఓనర్ రమేష్ చంద్ర మహేష్ స్థానిక మహిళ హరీషకు హరి శ్రీ మెన్స్ పీజీ హాస్టల్ లీజ్ పద్ధతిలో ఇచ్చాడు. లీజ్ సమయంలో హరీష దగ్గర దాదాపు 40 లక్షల రూపాయలు తీసుకున్న ఓనర్ తిరిగి చెల్లించే క్రమంలో ఇద్దరు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ఓనర్ కుమారుడైన శశాంక్ మహేష్ కర్కర్ తన పలుకుబడిని ఉపయోగించి విద్యుత్ శాఖ అధికారుల సహాయంతో సోమవారం పీజీ హాస్టల్ గదులకు సంబంధించిన 13 మీటర్లను తొలగించాడు. దీంతో హాస్టల్ లో ఉంటున్న 40 మంది వరకు విద్యార్థులు ఉద్యోగులు రాత్రి నుండి కరెంటు లేక నీళ్లు లేక తినడానికి తిండి లేక పలు రకర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో మంగళవారం ఉదయం స్థానిక హాస్టల్ ముందు ఆందోళనకు దిగారు. గత రెండు రోజులుగా విద్యుత్ లేక తిండి లేక నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడ్డామని తమకు న్యాయం చేయాలని ఆందోళన చేశారు. ఈ విషయమై హాస్టల్ లీజ్ తీసుకున్న నిర్వాహకురాలు హరీష్ మాట్లాడుతూ స్థానికంగా జరుగుతున్న వివాదం కోర్టు పరిధిలో ఉందని అయినప్పటికీ విద్యుత్ శాఖ వారు మీటర్లను తొలగించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయమై తాను పోలీసులకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం నిమజ్జనం సందర్భంగా సోమవారం వరకు తమకు టైం కావాలని చెప్పినప్పటికీ ఓనరు విద్యుత్ శాఖ అధికారులు వినకుండా స్థానిక ఏయి దౌర్జన్యంగా మీటర్లను తొలగించారని ఆమె ఆరోపించారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలు కనపడితే సీజ్ చేస్తాం

## - ఎస్సై పోచయ్య

**లితల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు నడపనివ్వరాదు.**



అందోల్ /మెదక్ సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర ): మెదక్ జిల్లా పరిధిలోని ద్విచక్ర వాహనదారులు మరియు ఇతర వాహనదారులు తమ వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతాయి అట్టి వాహనాన్ని సిజ్ చేస్తామని ఎస్సై పోచయ్య చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ ఎస్పి శ్రీనివాసరావు ఆదేశాలతో డిఎస్పి ప్రసన్నకుమార్ సూచనలతో రేగోడు మండల కేంద్రంలోని వెంకటాపూర్ ఎక్స్ రోడ్ వద్ద వాహనాల తనిఖీలు చేయగా నాలుగు వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకపోవడంతో అట్టి వాహనాలను పట్టుకుని పోలీస్ స్టేషన్కు తరలించి రిజిస్ట్రేషన్ ధృవపత్రాలు పరిశీలించి నెంబర్ ప్లేట్ వేసుకున్న తర్వాత రెండు వాహనాలు రిజిస్టర్ వాహనదారునికి ఇవ్వడం జరిగిందని మండలంలో ద్విచక్ర వాహనదారులు నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై కనపడితే అట్టి వాహనా దారునిపై చర్యలతో పాటు వాహనాన్ని సీజ్ చేయబడుతుంది కావున వాహనదారులు తమ వాహనాలకు నెంబర్ ప్లేట్ వేసుకొని రోడ్లపై వెళ్లాలని పోలీసు వారి తనిఖీల్లో తమ ధ్రువపత్రాలు తప్పకుండా కలిగి ఉండాలి, లేనియెడల చట్టరీత్య చర్యలు తీసుకోబడుతుందని అన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు నడపనివ్వరాదని ప్రమాదాలు జరిగితే వాహన దారుడు శిక్ష పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్సై శంకర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# బిఎంఆర్ రెసిడెన్సి లడ్డు వేలం పాటలో లక్ష 16 వేలకు దక్కించుకున్న మురహరి రావు దంపతులు

కూకట్‌పల్లి (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 01 : కూకట్‌పల్లి సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ బిఎంఆర్ రెసిడెన్సిలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి లడ్డు వేలం పాట కార్యక్రమం ఆదివారం జరిగింది. పోటాపోటీగా జరిగిన లడ్డు వేలంపాటలో పేరం మురహరి రావు దంపతులు రూ. 101116/- – వినాయకుడి లడ్డును వేలం పాటలో కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బిఎంఆర్ రెసిడెన్సి సభ్యులు, మురహరి రావు దంపతులను ఘనంగా సన్మానించి, లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ , మహేందర్, శ్రీనివాస్, నాగరాజు యాదవ్, శ్రీధర్, వాసు, హరి, శ్రీహరి, గోపికృష్ణారెడ్డి, విజయ్, చైతన్య రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నిరాధార ఆరోపణలకు వ్యతిరేకంగా ర్యాలీ



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర ) : కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై నిరాధార ఆరోపణలు చేస్తూ విచారణ పేరుతో సీబీఐకి అప్పగించి కొత్త కుట్రలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంగళవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించిన అనంతరం చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో, ధర్నా చేసి, కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



గజ్వేల్ నియోజకవర్గం, 02 సెప్టెంబర్ 2025 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలోని మీనాజీపేట గ్రామంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి పర్యటించి ఇందిరమ్మ ఇల్లు ఇంటి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇంటి నిర్మాణం 600 స్క్వేర్ ఫీట్ లోపే నిర్మించుకోవాలని, ఎక్కువగా నిర్వహిస్తే పేమెంట్ రాదని లబ్దిదారులకు సూచించారు. పే- మెంట్ లో పెండింగ్ వస్తే ఈ- కేవైసీ చేయించుకోవాలని ఎలాంటి టెక్నికల్ సమస్యలు ఎదురైతే కలెక్టరేట్లోని గృహ నిర్మాణ శాఖ అధికారులను సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు.

# దూరవిద్య ద్వారా ఉజ్వల భవిష్యత్తు



## జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ధర్మానాయక్

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర ) : దూర విద్య ద్వారా ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ధర్మానాయక్ అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ ను సందర్శించిన అనంతరం జరిగిన కౌన్సిలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.....అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ద్వారా రెగ్యులర్ విశ్వవిద్యాలయాలతో సమానంగా దాదాపు అన్ని కోర్సులను అందుబాటులోకి తెచ్చామని బిఏ, బీకాం, బీఎస్సీ, జర్నలిజం, లైబ్రరీ సైన్స్, ఎం.ఏ., ఎమ్మెస్సీ, ఎంబీఏ లాంటి కోర్సులను అందిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి డిగ్రీలో బీఈడీ కోర్స్ ని ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నామని తెలియజేశారు. ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, వారి ఆసక్తి గల కోర్సులను పూర్తి చేయవచ్చని సూచించారు. మిగతా యూనివర్సిటీలతో పోల్చుకుంటే అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఫీజులు చాలా తక్కువగా ఉంటాయని గుర్తు చేశారు. రెగ్యులర్ గా డిగ్రీలు చేయలేనివారు, ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, గృహిణులు, వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దూరవిద్య డిగ్రీ కి మరియు సాధారణ డిగ్రీకి సమానమైన విలువ ఉంటుందని గుర్తు చేశారు. సార్వత్రిక విశ్వవిద్యాలయం ద్వారా విద్య అభ్యసించిన వారు ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా మరియు వివిధ ప్రభుత్వ ప్రైవేట్ సంస్థల్లో ఉన్నత స్థానంలో ఉన్నారని గుర్తు చేశారు. అదేవిధంగా ఆదివాసీలకు, ట్రాన్స్ జెండర్లకు, వికలాంగులకు ఫీజు లేకుండా ఉచిత విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రాధిక మాట్లాడుతూ.. అంబేద్కర్ విశ్వవిద్యాలయం ద్వారా తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్య అందిస్తున్నామని కాబట్టి అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ శంకర్ నాయక్ (ఫోన్ నెంబర్-9441512166) ను సంప్రదించాలని కోరారు.

# అంగరంగ వైభవంగా మల్లికార్జున స్వామి పల్లకి సేవ

జహీరాబాద్ సెప్టెంబర్ 02 (విజన్ఆంధ్ర) : మొగడంపల్లి మండలంలోని ధనశ్రీ గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి పల్లకి సేవను అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నా%-%పెద్దా, కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులంతా పాదరక్షలు లేకుండా పాల్గొని ఆటలు, పాటలు, భజనలు, కీర్తనలతో ఉత్సవాన్ని మరింత ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం నుండి హనుమాన్ మందిరం వరకు పల్లకీసేవ నిర్వహించగా, మహిళలు, పిల్లలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ పల్లకి సేవకు ధనశ్రీ గ్రామస్తులు మాత్రమే కాకుండా, పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల భక్తులు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దనశ్రీ మల్లయ్య ముత్య, ప్రముఖ కవి డాక్టర్ పెద్దగొల్ల నారాయణ, జగన్నాథ్, విశ్వనాథ్ యాదవ్, దుర్గయ్య, తుల్జారం, వేణుగోపాల్, కాడిగే వేణు, శ్రీనివాస్, పవన్, అఖిల్, పవనకుమార్, నితిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముతాపురం గ్రామంలో మృతుని కుటుంబానికి పొంగులేటి ఆర్థిక సహాయం

నేలకొండపల్లి సెప్టెంబర్ 2 విజన్ ఆంధ్ర ప్రతినిధి నేలకొండపల్లి మండల పరిధిలోని మోటాపురం గ్రామానికి చెందిన నంబూరి పుత్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు. శాఖమూరి రమేష్ నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడాలి గోవిందరావుని వాళ్ళ ఇంటికి వెళ్లి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయమని పంపించారు. ఈ కార్యక్రమంలో కుక్కల హనుమంతరావు. మామిడి వెంకన్న. ముతాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖఅధ్యక్షుడు బొల్లినేని వెంకటేశ్వర్లు. చెరుకు అభివృద్ధి మండలి డైరెక్టర్ గుడిమళ్ళమధు. సొసైటీ డైరెక్టర్ నంబూరు ప్రసాద్. కట్టా రాజేష్. పొంగులేటి యువసేన అధ్యక్షుడు నామవరపు కిరణ్. మందుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


# ఓర్వలేకనే కాంగ్రెస్ పై బురద జల్లుతున్న కేంద్రం : బండ పర్వతాలు



తెలకపల్లి, సెప్టెంబర్ 2(విజన్ ఆంధ్ర ) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుంటే ఓర్వలేక కేంద్రంలోని బిజెపి పాలకులు కుట్ర పన్ని కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మాజీ ఎంపీపీ బండ పర్వతాలు అన్నారు కేంద్రం నిర్లక్ష్యం వల్లే రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత ఏర్పడిందని ఆరోపించారు త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెబుతారని మాజీ ఎంపీపీ బండ పర్వతాలు పేర్కొన్నారు

# భూ భారతి దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలి

## - సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి



గజ్వేల్ నియోజకవర్గం, 02 సెప్టెంబర్ 2025 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా వర్గల్ తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం రోజు సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను భూ భారతి చట్టం లోని మార్గదర్శకాల ప్రకారం డిస్పోజల్ ప్రక్రియ వేగవంతం చేయాలని తహసీల్దార్ రఘువీర్ ని ఆదేశించారు. కుల, ఆదాయ, రెసిడెన్షియల్ ఇతరత్రా సర్టిఫికెట్ లు వెరిఫై చేసి పెండింగ్ లో ఉండకుండా నిర్ణీత కాల వ్యవధిలో తప్పనిసరిగా సర్టిఫికెట్స్ ఇవ్వాలని ఆదేశించారు.

ప్రకృతి వ్యవసాయం లో విశిష్ట కృషి చేస్తున్న డాక్టర్ సుభాష్ పాలేకర్, డాక్టర్ సి సుధా, డాక్టర్ నాగేశ్వరరావుకు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మెమోరియల్ అవార్డును అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు..
వైఎస్ రాజశేఖర్ రెడ్డి మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సమకాలీన రాజకీయాల్లో అధికారం ఉన్నపుడు మిత్రులు గా వస్తారు..అధికారం పోయాక మాయం అవుతారు .చదువుకునే రోజుల నుండిమరణం వరకు వైఎస్ కి కేవీపీ రామచంద్ర రావు తోడు నీడగా నిలబడ్డారు రైతుల కోసం, వ్యవసాయం దండగ కాదు పండుగ అని చెప్పడానికి వైఎస్ పని చేశారు .కేవీపీ రామచంద్ర రావు లాగా ఉంటానని కొంతమంది నా దగ్గరకి వస్తున్నారు.. ఈ తరానికి ఒకే వైఎస్, ఒకే కేవీపీ ఉంటారు..వారికి ప్రత్యామ్నాయం లేదు . తప్పులను తన ఖాతాలో, మంచిని వైఎస్ ఖాతాలో కేవీపీ వేసే వారు .సర్వం త్యాగం చేయగల గుణం, సమస్యలను ఎదురుకునే శక్తి కేవీపీకి ఉంది దేశంలో ఏ రాష్ట్రంలో ప్రభుత్వాలు ఏర్పాటు చేసినా ఉచిత విద్యుత్ ఇవ్వాల్సిందే అన్నట్లుగా వైఎస్ ప్రభావితం చేశారు ఉచిత విద్యుత్ పైన తొలి సంతకం చేయడంతో పాటు రైతుల విద్యుత్ బకాయిలను, వారి పైన పెట్టిన కేసులను వైఎస్ రద్దు చేశారు 2 రూపాయలకు కిలో బియ్యాన్ని రూపాయికె ఇచ్చారు. ఉచిత కరెంట్ అంటేనే వైఎస్ పేరు గుర్తుకు వస్తుంది ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ వంటి పథకాలను ఎవరు అధికారం లోకి వచ్చినా కొనసాగించాల్సి వస్తుంది తెలంగాణలో 3.10 కోట్ల మందికి ఉచితం గా సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. ఇందులో వైఎస్ స్ఫూర్తి ఉంది అధికారంలోకి వచ్చిన 3 నెలలోనే 2 లక్షల రైతు రుణ మాఫీ చేస్తాం 25,35,694 మంది రైతులకు 20,617 కోట్ల రుణ మాఫీ చేసి రుణ విముక్తి కల్పించాం .వరి వేస్తే ఉరే అని గత సీఎం అంటే మేం వరి వేస్తే 500 రూపాయల బోనస్ ఇచ్చాం, చివరి గింజ వరకు కొన్నాం రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయంకోసం ప్రణాళికలు తయారు చేస్తాం తెలంగాణలో కరవు,వలసలను నివారించడం కోసం గోదావరి జలాలను తీసుకు రావడానికి వైఎస్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ను చేపట్టారు నల్గొండ ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం కోసం ఎస్.ఎల్.బీ.సీ ని వైఎస్ చేపట్టారు 30 కిలో మీటర్ల సొరంగం తవ్విన తర్వాత పనులు ఆపేశారు ఎస్ ఎల్ బీ సీ ని మా ప్రభుత్వం పూర్తి చేసి రైతుల కలను నెరవేరుస్తుంది నా జీవిత ఆశయం రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమేనని వైఎస్ గతం లో ప్రకటించారు నేను,వైఎస్ షర్మిల రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడం కోసం అవిశ్రాంతంగా పని చేస్తామన్నారు. వైఎస్ ముఖ్యమంత్రి గా ఉన్నపుడు ప్రతిపక్ష ఎం ఎల్ ఏ గా అసెంబ్లీ లో బడ్జెట్ పైన ప్రభుత్వాన్ని నిలదీశాను మొదటి సారి ఎం.ఎల్.ఏ అయినప్పటికీ నా విమర్శలకు వైఎస్ సభలో సమాధానం ఇచ్చారు కోపం అనే నరం తెగిపోయిందని వైఎస్ చెప్పారు అధికారంలో ఉన్నపుడు అహంకారం లేకుండా ఆలోచనతో ప్రతిపక్షాలకు వైఎస్ సమాధానం చెప్పారు..

# గత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్లాట్లను చూపాలని తహసీల్దార్ కు వినతి పత్రం

అందోల్ /మెదక్ సెప్టెంబర్ 02(విజన్ ఆంధ్ర ):గత కేసీఆర్ ప్రభుత్వం 2023న రేగోడ్ మండలంలోని దోసపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 01 లో 3.1/2ఎకరములో ఇల్లు లేని నిరు పేదలకు ప్లాట్లు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఉంచేతుల మీదుగా పట్టాలను మంజూరు చేసింది. ఇచ్చిన ప్లాట్లలో లబ్ధిదారులు హద్దులు పెట్టుకున్నారు.కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు అద్దులను చెరిపివేశారని రేగోడు తాసిల్దార్ దత్తు రెడ్డికి ఫిర్యాదు చేస్తూ వినతిపత్రం సోమవారం అందజేశారు. ఈ విషయంపై తాసిల్దార్ తక్షణమే చర్యలు తీసుకొని తమకు ఇచ్చిన ప్లాట్లను తిరిగి హద్దులు చూపిస్తానని చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లాటు కలిగిన లబ్ధిదారులు, యువ నాయకులు గురునాథ్ రెడ్డి, విలాస్ రెడ్డి,సంగమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరికి వైయస్సార్ ఆదర్శం : బండ పర్వతాలు

తెలకపల్లి, సెప్టెంబర్ 2(విజన్ ఆంధ్ర) ప్రతి ఒక్కరికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆదర్శమని మాజీ ఎంపీపీ బండ పర్వతాలు మాజీ ఉపసర్పంచి బాలగౌడ్,సింగిల్ విండో వైస్ చైర్మన్ యాదయ్య, మాజీ ఎంపిటిసి మొగిలి నిరంజన్,అన్నారు మంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, 108, లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన గొప్ప నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుగ్గిళ్ళ ప్రకాష్,ఆనంద్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి రెడ్డపాకుల కిరణ్,శారద నరహరి, విజయలక్ష్మి,మల్లేష్ గౌడ్,ఫరీద్, మెట్రో శివ,ఖుర్షీద్, భారీగారి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# హొతీ బి లో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

జహీరాబాద్ సెప్టెంబర్ 02 (విజనఆంధ్ర) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం హొతీ%-%బీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లు అర్పించారు. గ్రామస్తులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్ చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ… "డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి. పాదయాత్రతో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చి రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇల్లు, 108%-%102 అత్యవసర సేవలు, ఆసరా పింఛన్లు, తెల్ల రేషన్ కార్డులు, రెండు రూపాయల బియ్యం వంటి అనేక పథకాలతో పేద ప్రజలకు అండగా నిలిచారు. ఆయన చేసిన సేవలు తెలుగు రాష్ట్రాల ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి" అని పేర్కొన్నారు. అలాగే, 2009 సెప్టెంబర్ 2న రచ్చబండ కార్యక్రమానికి వెళ్తూ ఘోర హెలికాప్టర్ ప్రమాదంలో వైయస్ ప్రాణాలు కోల్పోవడం రాష్ట్రానికి పెద్ద నష్టమని, అలాంటి మహానాయకుడు మరల పుడరని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎస్.వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ వాజిద్ పటేల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాకీర్ పటేల్, సురేష్, మొహమ్మద్ అల్లావుద్దీన్, వెంకట్, అవినాష్, చాకలి కిష్టన్న, నర్సింలు, ఎస్. లక్ష్మారెడ్డి, సాబీర్ పటేల్‌తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య యూత్ మహిళా భక్తులకు చీరల పంపిణీ

వేములవాడ అర్బన్ సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర) చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో ఎన్నారై పోతంగల్ లావణ్య భూపాల్, దంపతుల ఆధ్వర్యంలో శ్రీ చైతన్య యూత్ మహిళా భక్తులకు మంగళవారం చీరల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా లావణ్య, భూపాల్, దంపతులు మాట్లాడుతూ,గత 25 సంవత్సరాలనుండి ప్రతి సంవత్సరం శ్రీ చైతన్య యూత్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలు నిర్వహిస్తున్న యూత్ సభ్యులకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మా వంతు శ్రీ చైతన్య యూత్ వారికి ముందుముందు ఆర్థికంగా



ఎల్లా వేళలా సహాయం, సహకారాలు అందిస్తానని తెలిపారు.

# దివంగత వైఎస్ఆర్ స్ఫూర్తితో...

# రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి**

గజ్వేల్, 02 సెప్టెంబర్ 2025 (విజన్ ఆంధ్ర) : దివంగత వైఎస్ఆర్ స్ఫూర్తితో పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టి పెట్టినట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజ్ఞాపూర్ లో దివంగత వైఎస్ఆర్ విగ్రహానికి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ మండల కాంగ్రెస్ బాధ్యులు సుఖేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్ తదితరులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏకకాలంలో రూ రెండు లక్షల పంట రుణమాఫీ చేసి సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయం తీసుకోగా, అలాగే రైతులను ఆర్థికంగా ఆదుకోవడం తో పాటు సాగుకు సరిపడా ఎరువులు అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా గతంలో నిలిచిపోయిన ఆరోగ్యశ్రీ ని తిరిగి ప్రారంభించి రూ పది లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తుండగా, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ 500 కే గ్యాస్ సిలిండర్ తదితర వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను దివాలా తీయించినప్పటికీ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నట్లు తెలిపారు. కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని అందినంత దోచుకోగా, రాష్ట్ర నిధులు గత ప్రభుత్వ అప్పులు, వడ్డీలకే సరిపోతున్నట్లు ఎద్దేవా చేశారు. అయినప్పటికీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఏఎంసి డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, వాహిద్, నర్సాగౌడ్, యాదగిరి కొండపోచమ్మ దేవాలయం డైరెక్టర్ గుండు లక్ష్మణ్, డిసిసిబి మాజీ డైరెక్టర్ కుంట్ల లక్ష్మారెడ్డి మజీద్ కమిటీ అధ్యక్షులు మాతీన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్, జిల్లా ప్రధాన కార్యదర్శి దప్పు గణేష్ ముఖ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్ నక్క రేగొండ గౌడ్, శివారెడ్డి , రమేష్ గౌడ్ ,జహీర్, అమరెందర్, ఉదెం సారిక శ్రీనివాస్ రెడ్డి, జహంగీర్, ఆంజనేయులు, మల్లారెడ్డి, ప్రేమ్ కుమార్ కొండల్ రెడ్డి, కప్ప భాస్కర్, ఎండి షరీఫ్, పెరిక నాగరాజు, వెంకట్ గౌడ్, వేణుగోపాల్, హుస్సేన్, సుఖం సురేష్, అరుణ్ కుమార్, శ్రావణ్, మరియు భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుంగతుర్తి గిరిజన బాలికల గురుకులంలో బాత్రూంల సమస్య

తుంగతుర్తి సెప్టెంబర్ 2 ( విజన ఆంధ్ర ) తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 650 మంది విద్యార్థినీల కోసం 72 బాత్రూంలు నిర్మించినా, వాటిలో కేవలం నాలుగు మాత్రమే ప్రస్తుతం పనిచేయడంతో విద్యార్థులు ప్రతిరోజూ అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం పాఠశాలలో 603 మంది విద్యార్థినీలు అడ్మిషన్ పొందగా, 416 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని పత్రికల ద్వారా తెలుసుకున్న తహసిల్దార్ దయానందం మంగళవారం పాఠశాలను సందర్శించారు. వంటగది, స్టోర్ రూమ్‌ను పరిశీలించిన ఆయన, విద్యార్థులకు మెనూ ప్రకారం తాజా కూరగాయలతో భోజనం అందించాలంటూ సూచించారు. అనంతరం బాత్రూంలను తనిఖీ చేసి శానిటరీ వ్యవస్థ సరిగా లేని విషయాన్ని గుర్తించారు. తాత్కాలికంగా బాత్రూంలను శుభ్రం చేసి విద్యార్థినీలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని, సమస్యపై ఉన్నతాధికారులకు నివేదిక పంపాలని ప్రిన్సిపాల్ అరుణశ్రీకి ఆదేశించారు.

శానిటరీ సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కొంతమంది



విద్యార్థులు టీసీలు తీసుకొని బయటకు వెళ్తున్నారని తహసిల్దార్ తెలిపారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు ప్రార్థన సమయానికి తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.గురుకులంలో బాత్రూంల సమస్యపై జిల్లా కలెక్టర్ తక్షణమే ప్రత్యేక నిధులు కేటాయించి మరమ్మత్తులు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు

# రైతు బజార్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : చేవెళ్ల మార్కెట్ కమిటీ

చేవెళ్ల,సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల రైతు బజార్‌లో అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు మార్కెట్ కమిటీ ప్రత్యేక చర్యలు చేపడుతోందని కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ తెలిపారు. కమిటీ సొంత నిధులతోనే అవసరమైన పనులు చేపట్టబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం కమిటీ పాలకవర్గం కలిసి పట్టణ కేంద్రంలో ఉన్న రైతు బజార్‌ను సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులను సమీక్షించింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు, చిన్న వ్యాపారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. వ్యాపారస్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తినా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతు బజార్ అభివృద్ధి, విస్తరణపై మరింత ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు. స్థానిక రైతులకు మార్కెట్ సౌకర్యాలు



మెరుగుపడితేనే వారిలో ఉత్సాహం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగరి రాములు, కార్యదర్శి, డైరెక్టర్లు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.